


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**హిందువుల వైఖరి మారాలి ధర్మం కోసం పోరాడాలి: పవన్**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 38 | శనివారం 07 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


# మిర్చిరైతులకు మంచి రోజులు

**వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం**




2లో

మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు

# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

**ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం**
**క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు**
**లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు**
**ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం**
**కలుగొట్లలో 'మా భూమి-మా హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు**



2లో



భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మా భూమి-మా హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

# జగన్ పర్యటనలో అపశృతి

**ఇద్దరు వ్యక్తులు దుర్మరణం**



2లో

వైకాపా అధినేత జగన్ పర్యటన సందర్భంగా అపశ్రుతి చోటు చేసుంది. మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించేందుకు తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నం బయల్దేరారు. ఈ క్రమంలో జోగి రమేష్ ఇంటి సమీపంలో వైకాపా నేత ఒకరు మృతి చెందారు. జగన్ పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న వైకాపా చిల్లకల్లు గ్రామ అధ్యక్షుడు డి.రాంబాబు పల్స్ పడిపోయి కుప్పకూలారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చని పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇబ్రహీం పట్నం లో బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బార్ గేట్‌ను ఢీకొని యువకుడు మృతి చెందాడు.



# తప్పులను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?

ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?.. తగలబెడతారా..? అంటూ వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఫెర్ అయ్యారు.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది.. పక్కనే ఉన్న కరెంట్ ప్లగ్స్ అంటుకుని ఉంటే ఇంట్లో ఉన్న వాళ్ళ నాన్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.. బీసీ నాయకుడి వాయిస్ అణగదొక్కాలని ఇలా చేయటం న్యాయమా..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. రమేష్ ఇంటిపై 5 గంటలకు దాడి జరిగితే పోలీసులు, టీడీపీ నేతలు పథక రచన చేశారు.. పోలీసులు, టీడీపీ నేతలతో కలసి ప్లాన్ చేసి దాడి చేశారని విమర్శిం చారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్లి.. దాడి జరిగిన ఆ ఇంటిని పరిశీలించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఆ కుటుంబాన్ని పరామర్శించారు..

**పక్కా ప్రణాళికతో పోలీసుల సమక్షంలో జోగి ఇంటిపై దాడి**
**ఇల్లు తగులబడితే ఇంట్లో వారి పరిస్తితి ఏమిటి**
**వచ్చేది మా ప్రభుత్వమే..అందరి లెక్కలు తేలుస్తా**
**జోగి రమేశ్ కుటుంబానికి జగన్ పరామర్శ**
**కూటమి ప్రభుత్వ తీరుపై పోరాడుతామని వెల్లడి**

2లో

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం



2లో

**కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి**
**అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు**
**కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం**
**ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం**
**బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు**
**మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం**
**నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**

## తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!



రేపు, ఎల్లుండి తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉన్న పవన్ ఎన్నికల ప్రచారం రద్దయినట్టు ప్రకటించిన జనసేన అనివార్య కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం

2లో

## ఏపీ హైకోర్టులో 7 క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన అంబటి రాంబాబు



చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిపై 7 కేసులు నమోదు
అన్ని కేసులను కొట్టివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్లు వేసిన అంబటి
నల్లపాడు పీఎస్ లో నమోదైన కేసుకు సంబంధించిన విచారణను ఈ నెల 11కు వాయిదా వేసిన హైకోర్టు

2లో

## 8 మంది కాంగ్రెస్ నేతలపై వేటు.



పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆరుగురిపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది. హుజూర్‌నగర్ మున్సిపల్ ఎన్నికల బరిలో పార్టీ అభ్యర్థుల గెలుపు

## మాజీ మంత్రితో రాజకీయ పాఠాలు చెప్పించుకున్న లోకేశ్...



**మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయిన మంత్రి నారా లోకేశ్**

2లో

# ఇస్లామాబాద్ లో భారీ పేలుడు...

**15 మంది మృతి**




2లో

**ఇస్లామాబాద్‌లోని షియా మసీదులో భారీ పేలుడు**
**ఘటనలో 15 మంది మృతి, 80 మందికి పైగా గాయాలు**
**శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో జరిగిన దాడి**
**ఇది ఆత్మాహుతి దాడి అని అనుమానిస్తున్న అధికారులు**

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. శుక్రవారం

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

**భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం**
**గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది**
**ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్**
**సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి**




వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో

గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ



2లో

**ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత**

# భూములపై రైతులకే హక్కులు కల్పించాం







లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు. జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు. మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నా మన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నాయని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పిం చారని వివరించారు. రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు – నగరి ప్రాజెక్ట్‌లు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించామన్నారు. కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని అభివర్ణించారు. నగదు కోసం.. కమిషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్ల కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు. బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపించుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు.

రాజకీయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తాట తీస్తానని వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు హెచ్చరించారు. 1995లో ఉమ్మడి ఏపీ సీఎంగా తాను ఉన్నానని.. కాబట్టే ఇప్పుడు హైదరాబాద్ ,సైబరాబాద్ నగరాలు ఉన్నాయని తెలిపారు. తాను చిత్రగుప్తుడిలా అన్ని రాసుకుంటూ ఉంటానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, టిజి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పలను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?

దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి దాడి చేసిన వీడియో ఫుటేజ్ లు కూడా ఉన్నాయన్న ఆయన.. పోలీసుల సమక్షంలోనే నిప్పు పెట్టారు.. దాడి చేసిన టీడీపీ నేతలు మొత్తం చంద్రబాబు, లోకేష్ కి అత్యంత సన్నిహితులే అని తెలిపారు..కళ్లు మూసుకుని తెరిస్తే రెండేళ్లు గడిచాయి.. మరో మూడేళ్లు కళ్లు మూసుకుంటే వచ్చేది మన ప్రభుత్వమే..మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా..? జంగిల్ రాజ్ లో ఉన్నామా..? అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు వైఎస్ జగన్.. జోగి రమేష్ ఆయన మీద పెట్టిన అక్రమ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన సమయంలో దాడి చేశారు.. లోకల్ పోలీసులతో పాటు సీపీ ఫోన్ కూడా ఎత్తలేదు.. అంబటి రాంబాబు ఇంటి దగ్గర దహనకాండ సమయంలో కూడా పోలీసులు ఇలాగే చేశారు.. పోలీసుల సమక్షంలోనే అక్కడ కూడా దాడి జరిగిందన్నారు.. జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు.. గుంటూరులో అంబటి రాంబాబు.. ఇక్కడ జోగి రమేష్ ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు.. వచ్చేది మన ప్రభుత్వమే.. జగన్ 2.0లో అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన తీవ్రంగా ఖండించిన ఆయన.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది. స్థానిక పోలీసులు, టీడీపీ నేతలు కలిసి ప్లాన్ చేసి దాడి చేశారు. దాడి సమయంలో, పోలీసులు సమక్షంలోనే నిప్పులు పెట్టారు.జోగి రమేష్ విచారణ కోసం హాజరైన సమయంలోనే ఈ దాడి జరిగింది. స్థానిక పోలీసులు మరియు సీపీ ఫోన్ కూడా అందుకోలేదు. ఇటువంటి పరిస్థితి అంబటి రాంబాబు ఇంటి దగ్గర జరిగిన దహనకాండ సమయంలో కూడా కనిపించిందన్నారు వైఎస్ జగన్.. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రతి సమస్యను తీసుకెళ్తాం.. జోగి రమేష్‌పై ఇప్పటి వరకు 12 అక్రమ కేసులు నమోదయ్యాయి. కల్తీ మద్యం కేసులో ఆయనను జైల్లో కూడా పెట్టారు. వైఎస్ జగన్ చెప్పినట్లే, పోలీసులు మరియు వర్గాల సహకారంతో ఆయనపై రాజకీయ భయం, న్యాయ హరాస్మెంట్ కొనసాగుతోంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు దోషులను బోన్‌లో నిలబెడతామని హెచ్చరించారు వైఎస్ జగన్..

### తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం రద్దయింది. ఇంతకు ముందు వెలువడిన ప్రకారం రేపు, ఎల్లుండి ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. తాజాగా ఆయన ఎన్నికల ప్రచారం రద్దయినట్టు జనసేన ప్రకటించింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, పవన్ వ్యక్తిగత కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం. మరోవైపు, మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో ఈ ఉదయం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో పవన్ చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## హిందువుల వైఖరి మారాలి ధర్మం కోసం పోరాడాలి: పవన్

మన హిందూ ధర్మాన్ని మనమే రక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి భక్తుడికీ ధర్మాన్ని కాపాడే బాధ్యత ఉందని 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'దేవుళ్లను ఎవరైనా అవమానిస్తే హిందువులు వ్యక్తిగతంగానే బాధపడతారు. ఎవరు చేసిన కర్మ వారే అనుభవిస్తారని భావిస్తారు. హిందువుల్లో ఈ ఉదాసీన వైఖరి మారాలి. కుల, ప్రాంత, భాష విభేదాలున్నా హిందూ ధర్మం ఒక్కటే. హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి. మన ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ఎవరికీ వ్యతిరేకం కాదు' అని పవన్ సంచలన ట్వీట్ చేశారు.

## ఏపీ హైకోర్టులో 7 క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన అంబటి రాంబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఆయనపై పట్టాభిపురం, మంగళగిరి, నగరంపాలెం, నల్లపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఏపీ హైకోర్టులో ఆయన 7 క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే నల్లపాడు పీఎస్ లో నమోదైన కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్ పై విచారణను ఈ నెల 11వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. మంగళగిరి పీఎస్ లో నమోదైన కేసులో తప్పనిసరిగా బీఎన్ఎస్ 35(3)ను అనుసరించాలని మంగళగిరి పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. మిగిలిన 5 కేసులకు సంబంధించిన క్వాష్ పిటిషన్లు సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్వాష్ పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. మరోవైపు, అంబటిపై పీటీ వారెంట్ పొందేందుకు మంగళగిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేసినట్టు తెలుస్తోంది.

### మాజీ మంత్రితో రాజకీయ పాఠాలు చెప్పించుకున్న నారా లోకేశ్..

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్... సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో శుక్రవారం భేటీ అయ్యారు. లోకేశ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి, లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు సుదీర్ఘంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్, గౌతు శివాజీతో కలిసి భోజనం చేసి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో వర్తమాన, నాటి రాజకీయ పరిస్థితులు, రాజకీయాల్లో నైతిక విలువల ప్రాధాన్యత గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు తెలిసింది. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై లోకేశ్.. శివాజీ నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న కుమారుడిగా, దాదాపు నాలుగు దశాబ్దాలుగా టీడీపీలో కొనసాగుతున్న శివాజీ తన రాజకీయ అనుభవాలను లోకేశ్ తో పంచుకున్నారు. తాను గతంలో మంత్రిగా పనిచేసిన శాఖల పనితీరు, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించిన విధానాలను లోకేశ్ కు వివరించారు. గౌతు శివాజీ చెబుతున్న అలనాటి రాజకీయ ముచ్చట్లను, ఆయన అనుభవాలను లోకేశ్ ఆసక్తిగా విన్నారు. సీనియర్ నేతలను గౌరవించడం, వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని లోకేశ్ భావిస్తున్నట్లు ఈ సమావేశం తెలియజేస్తోంది. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పాలనలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్న లోకేశ్, పార్టీలోని సీనియర్ నేతల అనుభవాన్ని కూడా ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ఆత్మీయ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

### 8 మంది కాంగ్రెస్ నేతలపై వేటు..

కోసం పాటుపడకుండా పోయి, సొంతపార్టీకి గొడ్డలి పెట్టుగా మారిన నేతలపై కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకుంది. ఎన్నికల్లో పార్టీ అధికారిక అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన పలువురు నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ప్రకటించారు. తమ్మిశెట్టి రాము, రాయల వెంకటేశ్వర్లు, అమరవరపు ప్రవీణ్, రణబోతు రామిరెడ్డి, దగ్గుపాటి రామిరెడ్డి, షేక్ సైదా మేస్త్రీ, చింతకాయలు రాము, వల్లపుదాసు కృష్ణ ఆరుగురు వార్డు నెంబర్లను స్సపెండ్ చేశారు. జగిత్యాలలో కూడా మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ లీడర్ జీవన్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అతని అణుచరులతో కాంగ్రెస్ పెద్దలు చెప్పినా వినకుండా మున్సిపల్ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థులతో నామినేషన్లు వేయిస్తున్నారని టాక్. దీంతో ఈ విషయం పార్టీ పెద్దల దృష్టికి పోయింది. జీవన్ రెడ్డిపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారా? లేదా అనేది వేచి చూడాలి. గత కొన్ని నెలల నుంచి బహిరంగానే ఆయన సొంతపార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌లో గెలిచి, కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారి జాబితాను పరిశీలించిన జిల్లా నాయకత్వం, ఈ మేరకు వేటు వేసింది. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వకుండా, ప్రత్యర్థులతో చేతులు కలిపినట్లు లేదా స్వతంత్రంగా వ్యవహరించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నర్సయ్య తెలిపారు.

## మిర్చిరైతులకు మంచి రోజులు

వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ. 27వేలు, తేజ రకం మిర్చికి రూ. 19,500, పత్తికి రూ. 7,630, మినుములకు రూ. 8,602, పెసర్లకు రూ. 8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ. 7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ. 70 తగ్గి రూ. 7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

## జగన్ పర్యటనలో అపశృతి

మృతుడు ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్‌గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తలు రెచ్చిపోయారు. జన సమీకరణతో గుంపులు గుంపులుగా రోడ్లపైకి చేరుకుని ప్రజలను అవస్థలకు గురిచేశారు. ఇబ్రహీంపట్నం రింగు, తదితర ప్రాంతాల్లో బైక్‌లతో స్టంట్‌లు చేస్తూ అలజడి సృష్టించారు. జోగి రమేశ్ సహా పలువురు వైకాపా నేతలు అక్కడే ఉన్నా వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేశ్ ని పరామర్శించేందుకు విజయవాడ ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే, ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురు చూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని జగన్ యాత్రలో ప్రాణాలు కోల్పోయారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన జగన్.. నాలుగు గంటలైనా ఇబ్రహీంపట్నం చేరలేదు. ఉదయం నుంచీ జగన్ కోసం పడిగాపులు కాసిన వైసీపీ కార్యకర్త రాంబాబు పల్స్ డౌన్ కావడంతో.. ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద పడిపోయారు. వెంటనే గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించగా.. చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. అలాగే, ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్ అనే యువకుడు బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేట్‌ను గుద్దుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ కన్నుమూశాడు. భార్గవ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా, గతేడాది జూన్ లోనూ ఇలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుకుంది. సత్తెనపల్లిలో పర్యటించిన జగన్ కారు కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతిచెందాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ భారీగా జనాన్ని సమీకరించి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. మరోవైపు ట్రాఫిక్, పోలీసు ఆంక్షలు విస్మరిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

## ఇస్లామాబాద్ లో భారీ పేలుడు...

జుమ్మా ప్రార్థనల సమయంలో ఓ షియా మసీదు లక్ష్యంగా జరిగిన ఈ భీకర దాడిలో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను స్థానిక అధికారులు ధృవీకరించారు.ఇస్లామాబాద్‌లోని ఆగ్నేయ ప్రాంతమైన తర్లాయ్ కలాన్‌లోని ఖదీజతుల్ కుబ్రా మసీదులో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కావడంతో ప్రార్థనల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైన సమయంలో పేలుడు సంభవించడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించాయి. నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మసీదు ప్రధాన ద్వారం వద్ద దుండగుడు తనను తాను పేల్చుకుని ఉండవచ్చని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడిని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ తాజా ఘటనతో రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్ధిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ. 600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నా న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ):**కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం చేపట్టే ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో కలిసి ఐక్యంగా పాల్గొంటున్నామని తెలియజేస్తూ సమ్మె పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి ఏసురత్నం, ఏ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్,సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. లక్ష్మణ్,సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమాన్లకు కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోర్స్ ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని యాజమాన్లు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమాన్ల కు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందని యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని కార్మికులను రోబోలుగా చిత్రికరించే ప్రయత్నం చేస్తుందని, ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 13 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమని ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యావత్ కార్మిక వర్గం అంతా పాల్గొని కేంద్రం మెడలు వంచి కార్మిక వర్గం సత్తా చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## తిక్క స్వామి ఉరుసు మహోత్సవానికి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ లోని తిక్క స్వామి దర్గా ఉరుసు మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత 75 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో కుల మతాలకతీతంగా నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతంలో వారు విశేషంగా తిక్క స్వామి వారి దర్గాను దర్శించుకుని ఉరుసు మహోత్సవంలో వేలాదిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ , 24 వ వార్డు ఇన్చార్జి రహంతుల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూలు ఆజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిఅనిల్ అమృతరాజ్, జలిల్,మా బాషా,శ్రీను, అడ్వకేట్ పునీత్ కుమార్,కరీం ఖాన్, నవ్యాంధ్ర రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు కబీర్,సుబ్బమ్మ మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు





## విజ్ డమ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కు ఎంపికైన కంపసముద్రం వాసి



**మర్రిపాడు ఫిబ్రవరి 06నంది పత్రిక :** మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామానికి చెందిన మున్నెల్లి శివశంకరయ్య అమెరికన్ విజ్ డమ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ఎంపికయ్యారు.ప్రస్తుతం వీరు అనంతసాగరం మండలం చిలకలమర్రి ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్నారు.దారంతో వివిధ దేవతా ప్రతిమలు,జాతీయనాయకుల ప్రతిమలు ఎంతో కళాత్మకంగా తయారు చేసినందుకు గాను వారిని ఈ అవార్డ్ కు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు మెయిల్ ద్వారా తెలియజేశారు.ఈనెల 28 వ తేదీన తమిళనాడు లోని హోసూరు నందు వారికి ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు.

## అవార్డు గ్రహీతలకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మర్రిపాడు ఫిబ్రవరి 06నంది పత్రిక :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం పొందిన మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ జీ.శ్రీనివాసులు,సీ.ఆర్.ఎం.టి కస్తూరయ్య లను యూటీఎఫ్ మర్రిపాడు మండల శాఖ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి మాట్లాడుతూ వృత్తి పట్ల వారికి ఉన్న నిబద్ధత,వారి ఉత్తమ సేవలు గురించి ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్,యూటీఎఫ్ సీనియర్ నాయకులు హెచ్.మోహన్ ప్రసాద్,సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు,మారుతి కేశవరెడ్డి,యూటీఎఫ్ నాయకులు చంద్రమోహన్,గురుస్వామి,బాల గురవయ్య,ఎన్.వెంకటేశ్వర్లు,రఫీచాంద్ బాషా,వెంకట రెడ్డి,దొంతు రత్నయ్య,సురేష్,పీర్ అహ్మద్,సంపూర్ణమ్మ,విజయలక్ష్మి, అనిత,లక్ష్మి,ఉపాధ్యాయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీపై రైతుల అసహనం

**బండిఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 6:** బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంతజూటూరు గ్రామంలోని రైతు సేవా సహకార సంఘంలో జరుగుతున్న యూరియా పంపినిపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ సొసైటీ పరిధిలో పెద్దదేవలాపురం, భోజనము,నారాయణాపురం,పరమటూరు,చిన్నదేవాలాపురం,లింగాపురం,గాలిచిన్నయ్యపాలెం,రామాపురం,బండిఆత్మకూరు గ్రామాలు ఉన్నాయి. 11గ్రామాల పరిధిలో ఉన్న ఈ సొసైటీ కి రబీ సీజన్లో పెద్ద ఎత్తున మార్కుఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నారు. యూరియా ఎప్పుడు సరఫరా చేస్తున్నారన్న విషయం రైతులకు ఏ మాత్రం కూడా బ్యాంకు సిబ్బంది తెలపడం లేదు.కనీసం గ్రామాలలో యూరియా పంపిణీ చేస్తున్నట్లు దండోరా కూడా వేయడం లేదని పలుగ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. పంపిణికి అప్పడికప్పుడు నిర్ణయాలు తీసుకొని పంపిణీ చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు.సొసైటీ పరిధిలో ని గ్రామాలకు కాకుండా ఇతర గ్రామాలలోని రైతులకు పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.సమయపాలన పాటించకుండా రాత్రి 9గంటల వరకు కూడా గుట్టుగా తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లుగా భోగట్టా. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు కూడా యూరియా విక్రస్తున్నారన్న ఆరోపణలు కూడా వినబడుతున్నాయి. యూరియా పంపిణీ పై ఆరోపణలు రావడంతో ఈ విషయం పై నంద్యాల సహకార బ్యాంకు జిల్లా అధికారులు శనివారం సంతజూటూరు సొసైటీ కి విచారణకు వచ్చే అవకాశం ఉంది

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**బండిఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 6:** బండిఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.గత ఏడాది ఆగస్టు నెలలో నంద్యాల కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ పాఠశాలలో ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.పోషక ఆహారం లోపం కారణంగానే పిల్లలకు కంటి చూపులో సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈ మేరకు అర్హులైన 47 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠాశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ ఎమ్ ఎల్ హెచ్ వో బాలసుబ్బమ్మ,ఏ ఎన్ ఎమ్ పుష్పలత,ఆశ వర్కర్లు లక్ష్మీదేవి,అరుణ,నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో విస్తరాకుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 06(నంది పత్రిక)** ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భముగా ( 06.02.2026 ) శ్రీ భ్రమరాంబికా సేవా సమితి, చీరాల వారు అన్నప్రసాద వితరణ విభాగానికి లక్ష విస్తరాకులను విరాళంగా అందజేశారు. వీరు అన్నపూర్ణాభవనం నందు సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకుల వీటిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ విస్తరాకులను సమర్పించడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 3,00,000/-లకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో వీరు విస్తరాకులను అందజేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమములో భ్రమరాంబికా సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి యం.వి. మహాలక్ష్మి, పలువురు సేవా సమితి ప్రతినిధులు శివ సేవకులు పాల్గొన్నారు.



# నాబార్డు సహకారంతో గ్రామీణాభివృద్ధికి బాటలు



### ఎస్. రంగాపురం వాటర్‌షెడ్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల, కలెక్టర్ రాజకుమారి.

**నంది పత్రిక -ప్యాపిలి** నాబార్డు ఆర్థిక సహకారంతో, ఎస్ఆర్ఈడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన ఎస్. రంగాపురం వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు.

**అధికారిక లాంఛనం** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా, మరియు నాబార్డు డీడీఎం కే.ఆర్.డి. కార్తీక్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రాజెక్టును ప్రారంభించారు. భూమి పూజ అనంతరం, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కలిసి సీబీపీ రిడ్జ్ ప్రాంతంలో వాటర్‌షెడ్ పనులకు పచ్చజెండా ఊపి శ్రీకారం చుట్టారు.

**బహుముఖ అభివృద్ధి కార్యక్రమాలు** ఈ సందర్భంగా కేవలం నీటి సంరక్షణ పనులే కాకుండా, సామాజిక అభివృద్ధిలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు: కలచట్ల వాటర్‌షెడ్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి చెక్కుల పంపిణీచేశారు. హార్టికల్చర్ శాఖ సమన్వయంతో కూరగాయల విక్రయదారులకు 'ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాల' అందజేసి సాగునీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కిట్ల పంపిణీచేశారు.

**సౌరశక్తితో బయో-రిసోర్స్ సెంటర్** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో-రిసోర్స్ సెంటర్ను ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు అవసరమైన కషాయాల తయారీ సులభతరం కానుంది. అలాగే, క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా మందుల పిచికారీ మరియు మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల ప్రదర్శన రైతులను విశేషంగా ఆకట్టుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఈడీ ఎన్జీవో ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి,ఎల్డీఎం, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు,హెచ్ ఓ కల్యాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం మరియు నాబార్డు మధ్య ఉన్న సమన్వయం గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన మార్పును తీసుకువస్తుందని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ,రాజా నారాయణమూర్తి,కాజా పీర్, బత్తుల రమేష్ రెడ్డి, సీమ సుధాకర్ రెడ్డి, సుదర్శన్, కొంగనపల్లి మధు,ప్రసాద్ రెడ్డి,బట్ట సత్యం,రాజశేఖర్, రాంమోహన్,నాగేంద్ర, వెంకటేష్,రమేష్, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి,విశ్వనాథ్,గోపాల్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను

### విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక.....** విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం మంగళగిరి సెంట్రల్ ఆఫీస్ నందు చైర్మన్లు, డైరెక్టర్లు, అబ్జర్వర్ల తో పాటు కలిసి వర్క్ షాప్ మీటింగ్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ , మరియు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు తాలబత్తుల సాయి , మోతడక వీరాచారి , కర్రి అప్పలస్వామి , డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ (యం.డి), ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ రమణ , మరియు సుతారు రాఘవేంద్ర పాల్గొన్నారు.



# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో న్యూరోస్పార్క్2 కే26




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్)లో న్యూరోస్పార్క్2ఖ26 కార్యక్రమాన్ని ఫిబ్రవరి 6, 2026న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐడియాథాన్, హ్యాకథాన్ మరియు స్టార్టప్ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. "ఇగ్నైట్ ది పవర్ ఆఫ్ యువర్ బ్రెయిన్" అనే నినాదంతో ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీ.టెక్, ఎం.టెక్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యూరోస్పార్క్2 కే 26లో ఏఐ ఆధారిత గ్లోబల్ సమస్యల పరిష్కారాలు, అగ్రిటెక్ గ్రామీణ ఆవిష్కరణలు, హెల్త్‌టెక్ & బయో ఇన్నోవేషన్, స్మార్ట్ సిటీస్, క్లిన్ ఎనర్జీ సస్టెయినబిలిటీ, ఎడ్‌టెక్ & స్కిల్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ & ఎంబెడెడ్ సిస్టమ్స్, సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. న్యూరోస్పార్క్ కోఆర్డినేటర్‌గా డా. ఎన్. ప్రవీణ్ కుమార్, స్టార్టప్ కోఆర్డినేటర్‌గా డా. కె. రాజ్ కుమార్ సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది. జ్యూరీ సభ్యులుడా. ఎన్. వెంకటేష్ నాయక్ అసోసియేట్ ప్రొఫెసర్ డేటా సైన్స్ విభాగం పి. లావణ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ఫైసిక్ సైన్స్ విభాగంపి. భాస్కర్ అసోసియేట్ ప్రొఫెసర్కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం. జ్యూరీ సభ్యులు మొత్తం ఆలోచనల నుండి టాప్-10 ఆలోచనలను ఎంపిక చేశారు మరియు పాల్గొనేవారికి వారి ఆలోచనలను ఆచరణాత్మకంగా ఎలా అమలు చేయాలో కూడా సూచించారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.




## శాంతిరామ్ ఇంజినీరింగ్ ఏఐ యుగంలో ఉపాధి అవకాశాలు పై అవగాహన





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ):**శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాల లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం సహకారంతో 6 ఫిబ్రవరి 2026న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 హీయిస్ ప్రీ-సమ్మిట్ ఎంగేజ్‌మెంట్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్ భవ్నా బత్రా, వైస్ ప్రెసిడెంట్ పీపుల్, గ్లోబల్ హాజరై, " ఏఐ యుగంలో ఉపాధి అవకాశాలు: విజయానికి అవసరమైన నైపుణ్యాలు మరియు దృక్పథాలు" అనే అంశంపై అత్యంత ఆసక్తికరమైన మరియు విజ్ఞానవంతమైన ప్రసంగం అందించారు. తన ప్రసంగంలో ఆమె, కృత్రిమ మేధ ఆధారిత ఉద్యోగ ప్రపంచంలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, అనుకూలత, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం, మరియు నాయకత్వ లక్షణాలు వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని, సందేహాలను నివృత్తి చేసుకుంటూ చురుకైన పరస్పర చర్యతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సెషన్ విద్యార్థులకు భవిష్యత్ కెరీర్ దిశపై స్పష్టతను మరియు ప్రేరణను అందించింది. ఈ కార్యక్రమం విజయవంతంగా, జ్ఞానవంతంగా సాగి, విద్యార్థులలో ఏఐ ఆధారిత ఉద్యోగ అవకాశాలపై అవగాహనను పెంపొందించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, వాలంటీర్లు మరియు విద్యార్థి సభ్యులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 9 న ఏ.పీ.ఓ కార్యాలయాలముందు ధర్నాలు జయప్రదం చేయండి.




## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు.

**బద్వేల్ ఫిబ్రవరి 06నంది పత్రిక :** గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేసే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి చారిత్రకమైన తప్పిదం తో ప్రజలను సందిగ్దంలో పడేసిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వద్దమాను వీరశేఖర్. సి.సుబ్రమణ్యం. ఆరోపించారు. దేశ ప్రజలు పని అయినా చూపండి - తిండి అయినా పెట్టండి. అనే నినాదంతో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుతం మోడీ ప్రభుత్వం కనుమరుగు చేస్తుందని అన్నారు. పేదల ఆకలి తీర్చే చట్టంపై మొదటి నుండి బిజెపి విషం చూపుతూనే ఉందని దాని ఫలితమే నేడు "జి రామ్ జి "చట్టమని వారు తెలిపారు. గ్రామీణ భారతంలో ఎక్కడి వారికైనా సరే పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిది ఈ కొత్త చట్టం ప్రకారం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేశారని ఆరోపించారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 100 రోజులు పాటు పని కనిపించాలని ఇప్పుడు ఈ పరిస్థితి కనుమరుగు అవుతుందని తెలిపారు. వ్యవసాయ కూలీలకు నష్టం చేకూర్చేలా ఈ నిధులు ఇతర రంగాలకు మళ్లించడం ఖాయమని వారు జోష్యం చెప్పారు. కోట్లాదిమంది నిరుపేదలకు సంబంధించిన ఈ పథకాన్ని ఒకేసారి ఎత్తివేస్తే ప్రజలలో తిరుగుబాటు వస్తుందని ఓ పథకంతో ప్రకారం అంచలంచెలుగా ఎత్తివేసే కుట్రకు తరలేపుతున్నారని నిరుపేదలకు పట్టెడు అన్నం పెడుతున్న అద్భుతమైన ఈ పథకం కు కేంద్ర బడ్జెట్లో ఉద్దేశపూర్వకంగానే నిధులు తగ్గిస్తూ వస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం వల్ల పేదల జీవితాలు సంతోషంతో ఉన్నాయని సాక్షాత్తు ఆర్బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్. ప్రముఖ దేశ అత్యున్నత ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ . లాంటివారు కూడా చెప్పారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం ఓ హక్కు పేద ప్రజలకు ఓ వరప్రసాదిని కావున కాపాడుకోవడం అందరి బాధ్యత అని వారు తెలిపారు. ఈనెల 9వ తేదీన జిల్లాలోని ఏపీఓ కార్యాలయాలు ఎదుట వ్యవసాయ కార్మికు సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. సిపిఐ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు. గోపవరం మండల కార్యదర్శి ఎస్.ఏ .ఖాదర్ బాషా. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు ను ఖండించండి పిడిఎస్ యు

### పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అఖండ




**కర్నూలు నంది పత్రిక.....** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను తెలియజేయడానికి వచ్చిన పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణ కుమార్ సహా పీడీఎస్‌యూ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి, యువజన సమస్యల పై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నించిన శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చిన నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై జరిగిన దౌర్జన్యమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి పోలీసులను వినియోగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణ కుమార్ తో పాటు ఇతర నాయకులను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఈ నెల 18న సిరివెళ్లకు షర్మిల రాక

## వై. ఎస్ షర్మిల చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి ఏఐసీసీ సభ్యులు & కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ పేదల పని హక్కును హరించే కుట్ర జరుగుతుంది నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారు ఈ నెల 18-02-2026 తేదీన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని కోరుచూ నంద్యాల జిల్లా కానాలపల్లె గ్రామము మరియు సిరివెళ్ల మండలంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని ఏఐసీసీ సభ్యులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ ,నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ మహాత్మా గాంధీ గారిని అవమానపరిస్తూ,పేదల పని హక్కునుకాలరాస్తూ జీవించే హక్కును హరించి వేస్తుందని వారు విమర్శించారు. ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పేరిట అన్ని నియోజకవర్గాలలో పర్యటన చేస్తుందని, కావున ఈ పర్యటనను నంద్యాల జిల్లాలో లోని కాంగ్రెస్ నాయకులు, కోఆర్డినేటర్లు, అభిమానులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ విభాగాల చైర్మన్లు,హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో నంద్యాల ఇంచార్జ్ చాకలి పుల్లయ్య, బనగానపల్లె ఇంచార్జ్ బాలు యాదవ్, పీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల టౌన్ అధ్యక్షులు చింతల పుల్లయ్య, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి సుమిత్ర,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరివెళ్ల డాక్టర్ మందుల రామకృష్ణ,వై.సంజీవ కుమార్,సేవాదళ్ మస్తాన్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 8న ట్రాఫిక్ ప్రమాదాలపై అవగాహన

### కర్నూలు ప్రగతి సమితి అధినేత ఎం.శ్రీహర్ష



**కర్నూలు నంది పత్రిక.....** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో ఈ నెల 8న డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ పోలీసులతో సంయుక్తంగా గుత్తి పెట్రోల్ బంక్ కూడలిలో అవగాహన కార్యక్రమం, సర్వమత ప్రార్థనలు, పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి డ్రైవర్లు తప్పనిసరిగా హాజరై రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించుకోవాలని శ్రీహర్ష కోరారు.

## బోధకాలు ప్రమాదకరం కాదులి ప్రథమ దశలో నివారించవచ్చు

### మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి



**బద్వేల్, ఫిబ్రవరి 6 (నంది పత్రిక ):**బోధకాలు ప్రమాదకరం కాదని చికిత్సతో ప్రథమ దశలో నివారించవచ్చుని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు బద్వేల్ మండలంలో అనంతరాజపురంలో శుక్రవారం ఫీవర్ , లార్వా ఇంటింటి సర్వే నిర్వహించి జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధులు వచ్చిన వెంటనే ఏం చేయాలి సిబ్బంది వారికి వివరించి చెప్పడం జరిగింది చికెన్ గున్యా , మలేరియా, డెంగ్యూ రావడం దోమల వల్లనే అని నరసింహారెడ్డి అన్నారు. లార్వాను అంతమొందిస్తే దోమ పూర్తిగా నివారణ అవుతుందన్నారు. భవిష్యత్తులో దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు ప్రతిరోజు వైద్య సిబ్బంది ఫీవర్ , లార్వా సర్వే నిర్వహించి అవసరం ఉన్న చోట మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరిగి ందన్నారు . ప్రతి ప్రభుత్వ అసుపత్రి లో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేటు ఆసుపత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు , సిహెచ్ఓ శిరీష , ఏఎన్ఎం నారాయణమ్మ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శిగా షకీలా బేగం నియామకం



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 06 (నంది పత్రిక):** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన బిజెపి మహిళా నాయకురాలు షకీలా బేగంకు రాష్ట్ర స్థాయిలో కీలక పదవి దక్కింది. ఆమెను బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర సెక్రటరీ (కార్యదర్శి) గా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ముఖ్య నేతలకు కృతజ్ఞతలు: తన నియామకం పట్ల షకీలా బేగం హర్షం వ్యక్తం చేస్తూ.. తనకు ఈ అరుదైన అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవన్ మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మరియు మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషాలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీలకు ప్రాధాన్యత: ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి హయాంలోనే మైనారిటీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. షకీలా బేగం నియామకం పట్ల పోరుమామిళ్ల పట్టణ బిజెపి నాయకులు మరియు మైనారిటీ వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రమశిక్షణే విజయానికి మార్గం విద్యార్థులకు సీఐ హేమసుందర్‌రావు హితవు




**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 6 (నంది పత్రిక):** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బాల వెంకటరెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైష్ణవి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.వి. రామకృష్ణ, వెంగమాంబ పాఠశాల కరస్పాండెంట్, కళాశాల డైరెక్టర్ గుర్రపు పుల్లపు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి తల్లిదండ్రులకు, విద్యా సంస్థలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి.వి. మోహన్ రెడ్డి, ఓ. నాగరాజు, ఆర్. వెంకట రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# రాయలసీమ ద్రోహి జగన్...

## అభివృద్ధి చేసింది ఒక్క టీడీపీనే





### మంత్రుల ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 6 ( నంది పత్రిక )** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం, తిరుమల లడ్డు కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికే వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి మరియు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగు గంగ, ఎస్ఆర్.బిసి వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రూ. 12,000 కోట్లు ఖర్చు చేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీ "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి, కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని. అనుమతులు లేనందున ఎన్.జిటీ జరిమానా వేసినా, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు?" అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం 5 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదని . వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ. 8,000 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే, అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. లడ్డు వివాదం నుండి తప్పించుకోవడానికే 'చలో పోతిరెడ్డిపాడు' తిరుమల లడ్డు అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక, దాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఇప్పుడు 'చలో పోతిరెడ్డిపాడు' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని వారు స్పష్టం చేశారు.



## తెలుగు గంగ మెయిల్ కెనాల్ కు గండి



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 6**: వెలుగోడు తెలుగు గంగ ప్రధాన కాలువకు శుక్రవారం సాయంత్రం గండి పడింది. మండల పరిధిలో ఉన్న గాలి చెన్నై పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న మద్దిలేరు కాలువ వద్ద ఉన్న తెలుగు గంగ ప్రధాన కాల్వకు సంబంధించి 4,5 బ్లాకుల మధ్య ఉన్న స్లూయిస్ వద్ద ఎడమ పక్కన పెద్ద గండి ఏర్పడింది. దీనివల్ల మద్దిలేరు వాగు ద్వారా వచ్చే నీరంతా కాలువలో కలుస్తూ ఉంది. మద్దిలేటి వాగు ద్వారా నీరు అధికం కావడంతో ఎడమ గట్టు కు గండి పడిందని తెలుస్తోంది. కాలువలోని నీరంతా స్లూయిస్ ద్వారా వెనక్కి వెళ్లి తిరిగి అండర్ టన్నెల్ ద్వారా కాలువలోకి కలుస్తు ఉంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెలుగంగ కాలువ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల లింగారెడ్డి, తెలుగ గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ రెడ్డి, డి ఇ నవజీవన్ రెడ్డి, ఏఈ నాయక్ ఇక్కడికి చేరుకొని గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. తెలుగంగ కాలువకు 10 కిలోమీటర్ల దూరం వద్ద గండి ఏర్పడిందని, కాలువలో నీటి సామర్థ్యాన్ని తగ్గించి కాలువకు మరమ్మత్తులు చేస్తారని, దీనివల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని బన్నురు రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని చెప్పారు. రైతులు ఇబ్బంది పడకుండా యుద్ధప్రాతిపదికన కాలువకు గండి ఏర్పడిన చోట మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే చెప్పారని బన్నూరు రామలింగారెడ్డి వివరించారు



## శ్రీ మద్దులేటీ స్వామిని దర్శించుకొని పూజలు జరిపిన జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 6 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మద్దులేటీ నరసింహ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న, శ్రీ ఘన మద్దులేటీ నరసింహ స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ వార్లను జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు శనివారం నాడు దర్శించుకున్నారు. దేవ స్థానం అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆయనతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఈ నెల 18 న నంద్యాల జిల్లాలో వై. ఎస్ షర్మిల రెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి.

**ఈ రోజు కానాల పల్లి గ్రామములో సిరివెళ్ల పట్టణ ము లో మీటింగ్ స్థలాన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామిలిఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసీసీ మెంబర్ & కర్నూల్ జిల్లా ఇంచార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్ పాల్గొన్నారు.**



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలో సిరివెళ్ల టౌన్ లో ఈ నెల 18 వ తేదీన నంద్యాల జిల్లాలో కానాల పల్లి గ్రామములో ఉదయం 10 గంటలకు వై ఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని, తరువాత సిరివెళ్ల పట్టణములో సాయంత్రం ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలియ చేశారు. ఈ రోజు కానాల పల్లి గ్రామాన్ని, సిరివెళ్ల పట్టణాన్ని ఏఐసీసీ మెంబర్, కర్నూల్ జిల్లా ఇంచార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి లు మీటింగ్ స్థల పరిశీలన చేశారు. మహాత్మ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు. పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల ని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామం లో ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్నట్లు నంద్యాల జిల్లాకు ఈ నెల 18 వ తేదీ న రానున్నట్లు తెలియజేశారు. కావున ఉపాదా హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని.ఈ కార్యక్రమములో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావ్, నంద్యాల నియోజక వర్గం ఇంచార్జి సి. పుల్లయ్య, బనగానపల్లె నియోజకవర్గం ఇంచార్జి బాల పుల్లయ్య,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు డి. సుమిత్రమ్మ, సోషల్ మీడియా జిల్లా చైర్మన్ సంజీవ్ కుమార్,నంద్యాల పట్టణ నాయకులు దాసరి చింతలయ్య, షేక్ మస్తాన్..కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ, ప్రసాద్, మందుల శ్రీహరి తదితర కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు



**పాములపాడు 6ఫిబ్రవరి (నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఎదురుగా ఉన్న సర్వేనెంబర్-55బి లో ఉన్న 12 సెంట్ల గవర్నమెంట్ స్థలంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని కోరుతూ పాములపాడు మండల తహసిల్దార్ జి.సుభద్రమ్మ కు సర్పంచ్ మల్లేశ్వరెడ్డి, టైలర్ వెంకటేశ్వర్లు, గోపాల కృష్ణయ్య, బ్రహ్మయ్య ఆచారి, సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్, ఇల్లూరి శ్రీరాములు, బలవెంకటరమణ, తదితరులు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.

### 25 మంది చెంచు మహిళలకు చీరల పంపిణీ.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 6 (నంది పత్రిక):** ఆయన మూగజీవాల పట్ల ఆప్యాయత కలిగి ఉండడమే కాకుండా ఎన్నో మూగజీవాలను తన హస్తవాసితో వైద్య సేవలు అందించి ప్రాణం పోశారు. మనుషుల పట్ల కూడా ఆదర అభిమానాలు తో పాటు మానవత్వం చూపుతూ 25 మంది చెంచు మహిళలకు చీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు గా పనిచేస్తున్న డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ రుద్రవరం మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో చెంచు మహిళలకు తన వంతు సహాయంగా తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం 25 మంది చెంచు మహిళలకుచీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ భార్య స్వరూపారాణి, తల్లి సరోజనమ్మ పాల్గొన్నారు.



## టీటీడీలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవు: ఎల్వీ సుబ్రహ్మణ్యం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. తాను ఒక సామాన్య భక్తుడిగా కోరుతున్నానని.. తప్పు చేసినవారు అంగప్రదక్షిణ చేస్తారో? కోనేటిలో మునుగుతారో తేల్చుకోవాలని అన్నారు. తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై శుక్రవారం నాడు టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పందించారు. 2024లో లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసినట్లు సీఎం చంద్రబాబు తనకు చెప్పారని గుర్తు చేసుకున్నారు. లడ్డూ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణ కమిటీ వేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, సిట్ దర్యాప్తు చేపట్టిందని వివరించారు ఎల్వీ సుబ్రహ్మణ్యం. భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇది కేవలం తప్పిదమే కాదు.. అత్యంత దుర్మార్గమని ఆయన అభివర్ణించారు. వాస్తవాలు త్వరలోనే నిరూపితమవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమార్కులు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ పాపాన్ని ఇప్పటికైనా రాజకీయ కోణంలో ఆలోచించొద్దని నిందితులకు హితవు పలికారు.

## 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమం రైతులకు రాజముద్ర పట్టాదార్ పాసుబుక్‌ల పంపిణీ



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 6 (నంది పత్రిక ):** పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీ పరిధిలోని దమ్మనపల్లి గ్రామ సచివాలయంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాసుబుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, పోరుమామిళ్ల మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే బద్వేల్ టీడీపీ, కూటమి నాయకులు, టీడీపీ ఉపాధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకుడు బ్రహ్మయ్య, దమ్మనపల్లి పంచాయతీ సర్పంచ్ సత్యరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, భూమి హక్కుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. భూ రికార్డులు సరిచూడటం ద్వారా రైతులకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు







**కర్నూలు నంది పత్రిక......**మీ భూమి–మీ హక్కు కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో భాగంగా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం లభించింది. మధ్యాహ్నం 12:20 గం.లకు కలుగొట్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్, , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి. వి. జయ నాగేశ్వర రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు, ఆదోని శాసన సభ్యులు డా.పార్థసారథి వాల్మీకి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు, మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, మంత్రాలయం ఇంఛార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంఛార్జి వైకుంఠం జ్యోతి, కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, బోయ కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, శ్రీశైలం బోర్డు డైరెక్టర్ రేఖ గౌడ్, డి.సి.ఎంఎస్ నాగేశ్వర రావు, కుడా చైర్మన్ సోమశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, వివిధ పార్టీ నాయకులు తదితరులు ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు.

**ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు** ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో మీ భూమి–మీ హక్కు కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. తదుపరి మ.4:50 గం.లకు బయలుదేరి వెళ్లారు.తిరుగు ప్రయాణంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి . వెంకటేష్, డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.



# గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

### రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) ఫిబ్రవరి 6 :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో గల కూ సూరు గ్రామంలోని నూతనంగా నిర్మించనున్న గోకులం షెడ్డు నిర్మాణమునకు రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి శుక్రవారం భూమి పూజ చేశారు. చెక్కునత్తం మణి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంకా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి గ్రామంలోనూ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో గోకులం షెడ్డు నిర్మాణం జరుగుతుండడం సంతోషకరమన్నారు. గోకులం షెడ్డు నిర్మాణం ద్వారా రైతులు ఆవుల ద్వారా ఆదాయం పొందుతారన్నారు. అలాగే అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చెక్కునత్తం పంచాయితీని రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణి ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, స్థానిక నాయకులు మునిరత్నం, బాలు, వెంకటాచలం, వినోద్, గిరి, గణేష్, విజయ్ పాల్గొన్నారు.

# చెన్నూరు మజారా ఇసుకపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి - సిపిఐ డిమాండ్.



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఇప్పుడున్న బై ఫర్ కిషన్ జీవో లో భాగంగా ఈ టర్మ్ లోనే ప్రత్యేక పంచాయతీ చేయాలి మా పంచాయతీ లో శిరివెళ్ల పంచాయతీ లోని కొట్టాలపల్లె గ్రామాన్ని కలపడానికి గ్రామస్తులుగా మాకు అంగీకారం లేదు. కేవలం ఇసుకపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేయాలి నంద్యాల జిల్లా డిజిపివో జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన సిపిఐ నాయకులు ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే.భాస్కర్.శిరివెళ్ళ మండల రైతు సంఘం కార్యదర్శి కామ్రేడ్ కే.పెద్దిరెడ్డి అధ్యక్షుడు కామ్రేడ్ డి.మౌలాలి.ఇసుకపల్లె సిపిఐ శాఖ కార్యదర్శి కామ్రేడ్ మధు.సహాయక కార్యదర్శి కామ్రేడ్ కే.పాములేటి మాట్లాడుతూ చెన్నూరు మజారా ఇసుకపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ ఏర్పాటులో భాగంగా ఎంపీడీవో గారు ప్రత్యేక పంచాయతీని చేయాలని ప్రతిపాదనలు పంపించారు కానీ జిల్లా పంచాయతీ నుంచి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కే.లలితబాయి గారు.పంపిన ప్రపోజల్ ఫైల్ లో శిరివెళ్ల పంచాయతీ లోని కొట్టాలపల్లె గ్రామాన్ని కలిపే విధంగా పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ గారికి.పంపడం జరిగింది గ్రామ ప్రజలుగా మా పంచాయతీలో కొట్టాలపల్లె గ్రామాన్ని కలపడం మాకు ఇష్టం లేదు.అంగీకారం కూడా కాదు ఇది గ్రామ ప్రజలందరి యొక్క అభిప్రాయం కావున ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి గారికి ఇసుకపల్లె గ్రామాన్ని మాత్రమే పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ మరల సీనియర్ అసిస్టెంట్ వీరేష్ అధికారికి వినతి పత్రం సమర్పించడం అయినదిఈ కార్యక్రమంలో యస్.రామలింగం.చిన్న దస్తగిరి (అలియాస్ నత్తెన్న) గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు మహర్దశ పొద్దోడిలో మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





### రైతు ముంగిటకే మార్కెట్ సౌకర్యం. ..
### దళారీ వ్యవస్థకు చెక్
### రైతులకు గిట్టుబాటు ధరపై హామీ
### “మామిడి తోటల్లో సిరుల పంట..

**నంది పత్రిక -ప్యాపిలి** రైతులకు న్యాయమైన ధర కల్పించడం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని పొద్దోడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ మార్కెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. దళారీల ప్రమేయం లేకుండా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌లో విక్రయించుకోవడం ద్వారా న్యాయమైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానిక మామిడి రైతులకు రవాణా భారం తగ్గి, ఈ మార్కెట్ ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. వ్యవసాయోత్పత్తులకు గిరాకీ పెంచేలా మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మామిడి సాగు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ఖాజాపీర్, రమేష్ రెడ్డి, సుదర్శన్, సీమ సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,పుల్లారెడ్డి, కొంగనపల్లి మధు, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పిఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి, బట్ట సత్యం, రాజశేఖర్, రామిరెడ్డి, ప్రిన్సిపల్ మధు, నారాయణ,కదిరప్ప, రవి, పరమేశ, సుధాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

### యాగంటి లో శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి సమీక్షా సమావేశం




**బనగానపల్లె ఫిబ్రవరి 6(నందిపత్రిక )** ప్రముఖశైవక్షేత్రము యాగంటిలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు యాగంటికి చేరుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ మౌళీశ్వరరెడ్డి, అర్చకులు, సిబ్బంది.అనంతరం మంత్రి పార్వతీ సమేత ఉమామహేశ్వరస్వామి వార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యాగంటిలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం యాగంటిలో బ్రహ్మోత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేల అన్ని ఏర్పాట్లు చేయండి. శ్రీశైలం, మహానంది తర్వాత యాగంటి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది ఆలయానికి కర్ణాటక, తెలంగాణలతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి భక్తులు వస్తారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సంతృప్తి కలిగించే విధంగా ఏర్పాట్లు ఉండాలి సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి మహా శివరాత్రికి యాగంటికి వచ్చే భక్తులకు టోల్ గేట్ ఫీజు లేకుండా చేసాము. సొంత నిధులతో భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం అందజేస్తున్నామని తెలిపారు.బ్రహ్మోత్సవాల రద్దీ నేపథ్యంలో అదనపు ఆర్టీసీ సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచన చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, త్రాగునీరు, పారిశుద్యం, క్యూ లైన్ లో భక్తుల రద్దీ లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదే సమయంలో పార్కింగ్ ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా పెద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.రెవెన్యూ, పారిశుధ్యం, ఆరోగ్య, పోలీసు, ఆర్ డబ్లూఎస్ శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు బ్రహ్మోత్సవాల వేళ అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో కే.పీ నర్సింహులు, తహసీల్దార్ బత్తుల నారాయణ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# స్పెల్ బి పోటీలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం




**బండి ఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 6 :** విజయవాడలో రాష్ట్ర స్థాయిలో జరిగిన స్పెల్ బి పోటీలలో రాష్ట్రస్థాయిలో బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలకు చెందిన అర్చన తృతీయ స్థానం సాధించింది. బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్చన జోనల్ స్థాయిలో జనవరి 22వ తేదీన జరిగిన స్పెల్బీ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. జనవరి 31న రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో అర్చన తృతీయ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా శనివారం ఆదర్శ పాఠశాలలో జరిగిన ఒక సమావేశంలో అర్చనను అభినందించడంతోపాటు దీనికి కృషి చేసిన గైడ్ టీచర్లు ఇలియాస్, నూర్జహాన్,అనురాధలను ప్రిన్సిపల్ ఆబ్దుర్ రఫీ అభినందించారు.

# అనారోగ్య బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**బనగానపల్లె ఫిబ్రవరి 6నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్,పెండేకంటి నగర్ కాలనీ లకు చెందిన వైసీపీ సానుభూతిపరులు జురుగు గంగాధర్ రెడ్డి, క్రైప మాజీ సర్పంచ్ చంద్ర కళావతమ్మ లను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు.కార్యక్రమం లో అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డి , వైయస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు..

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని





**మహానంది ఫిబ్రవరి 06 (నంది పత్రిక):–** విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.మహానంది మండలంలోని పుట్టుపల్లె, శ్రీనగరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,అంగన్వాడీలను సందర్శించి రికార్డులు పరిశీలించారు.మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలన్నారు.అనంతరం ఉపాధ్యాయులు పలు సమస్యలు తీసుకురాక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉపాధ్యాయులను ఏవైనా సమస్యలు ఉన్నాయా అడగ్గా శ్రీనగరం నందు పాఠశాలకు కాంపౌండ్ వాల్ కావాలని ఉపాధ్యాయులు కోరినట్లు,అదేవిధంగా పుట్టుపల్లె అంగన్వాడి సెంటర్ వర్షాకాలంలో లీకేజ్ అవుతున్నాడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పిల్లలు తెలియడంతో వెంటనే ఎంపీపీ నిధుల నుండి త్వరితగతిన పని మొదలుపెట్టి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.గర్భవతులు,బాలింతలకు పోషకాహార కిట్లు నెలనెలా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మహానంది మండలం అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి,మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీడీజీ లయన్ డాక్టర్ యార్లగడ్డ జగన్ మోహన్ రావు స్మారక

# ఏపీ లయన్స్ సేవా యజ్ఞం సేవా పురస్కారాలు

## -పెసల శ్రీకాంత్ కు ప్రత్యేక గౌరవ పురస్కారం

**విజయవాడ. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ):**సేవే జీవితం" అనే మహత్తర ఆదర్శంతో మానవాళికి చేసిన అసాధారణ సేవలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సేవా సంస్థకు చెందిన ప్రముఖ సేవాదారుడు లయన్ డాక్టర్ ఏ.వి.ఆర్. ప్రసాద్ కి "మానవాళికి చేసిన అసాధారణ సేవా పురస్కారం" ఘనంగా ప్రదానం చేయబడింది.అదేవిధంగా, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరియు వ్యక్తిగతంగా పెసల శ్రీకాంత్ సహకారంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సహాయకులకు గత 9 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్న ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం పూర్తి చేసిన సందర్భంగా, ఆ సేవలను గుర్తిస్తూ క్లబ్‌కు మరియు వారికి ప్రత్యేక గౌరవ పురస్కారాలు అందజేయడం జరిగింది.ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం విజయవాడలోని లయన్స్ సేవా భవన్ ప్రాంగణంలో, చిగురుపాటి మంజులా వాణి వరప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లయన్ డాక్టర్ ఏ.వి.ఆర్. ప్రసాద్ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థలో 316 జే పూర్వ జిల్లా గవర్నర్‌గా, 316 మల్టిపుల్ కౌన్సిల్ పూర్వ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, సమాజ సంక్షేమం, మానవ సేవ, ఆరోగ్య కార్యక్రమాలు మరియు సేవా విస్తరణలో అనేక ఆదర్శప్రాయమైన కార్యక్రమాలను చేపట్టారు.అత్యంత మంచి మనసు కలిగిన వ్యక్తిగా,కరుణతో నిండిన హృదయంతో, స్నేహపూర్వక స్వభావంతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహానుభావుడిగా,ఇంతటి వినయం, మానవీయత కలిగిన వ్యక్తిని అరుదుగా మాత్రమే చూడగలమనే అభిప్రాయాన్ని ఈ సందర్భంగా పలువురు వ్యక్తం చేశారు.ఆయన అందించిన అమూల్యమైన సేవలను గౌరవిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను హృదయపూర్వకంగా అభినందించారు.




## రైతులకు విత్తన సరఫరాలో ఇబ్బందులు కలగకూడదు

### ఏపీ ఎస్ ఎస్ సి డి ఎస్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి



**నంది పత్రిక -డోన్** రైతులకు విత్తన సరఫరాలో ఇబ్బందులు కలగకూడదని ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో విత్తన సరఫరాదారులతో కీలక సమావేశం నిర్వహించారు. రానున్న సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు విత్తనాల పంపిణీలో ఎటువంటి జాప్యం, ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను, సరఫరాదారులను ఆదేశించారు. వచ్చే సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో సిద్ధం చేయాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి విత్తన సరఫరాదారులకు అందాల్సిన పాత బకాయిల అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. బకాయిల చెల్లింపు ప్రక్రియపై సానుకూలంగా స్పందిస్తూ, సప్లయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సప్లయర్లు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో విత్తన కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ సీడ్స్ ఉన్నతాధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విత్తన సరఫరాదారులు పాల్గొన్నారు.

## 10లో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6, నంది పత్రిక** పదవ తరగతిలో విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని ఆళ్లగడ్డ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ హరిగోపాల్, ఎంపిడిఓ నూర్జహాన్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వారు తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన బోధన, మార్గనిర్దేశం ఉపాధ్యాయులు అందించాలన్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు అందించిన బోధనలను శ్రద్ధగవిని, క్రమశిక్షణతో చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.





**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 నంది పత్రిక** నగరంలోని ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జరుగుతున్న పనులు, చేయాల్సిన పనుల పురోగతిపై అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాను పర్యటించిన సమయంలో ప్రజల నుండి చెప్పిన సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల మేరకు ప్రాధాన్యత గల పనులకు వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయా వార్డుల్లో ప్రజలకు అవసరమైన సి. సి. రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణం, కాలువల మరమ్మత్తులకు, ప్రజా ఉపయోగకరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఏదో ఇచ్చారు, చేద్దాం అని కాకుండా అధికారులు తమ సిబ్బందితో సమన్వయం చేసుకుని పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చేయాల్సిన పనులకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ. లు మహేష్, రాజు, మధు, వెంకట ప్రసాద్, లలిత, శిల్ప, రమణ, టెక్నికల్ ఆఫీసర్ రజని పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు



**శ్రీశైలం ఫిబ్రవరి 06(నంది పత్రిక)** జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,76,22,452/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 25 రోజులలో ( 12.01.2026 నుండి 05.02.2026 వరకు) సమర్పించడం జరిగింది. ఇందులో ఉభయ దేవాలయాల హుండీల ద్వారా 3,73,32,470/-లు మరియు అన్న ప్రసాదవితరణ హుండీల ద్వారా రూ. 2,89,982లు లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. అదేవిధంగా 526 యుఎస్ఏ డాలర్లు, 84 సింగపూర్ డాలర్లు, 140 కెనడా డాలర్లు, 10 - ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఈరోస్, 55 - ఇంగ్లాండు ఫౌండ్స్, 28 - మలేషియా రింగిట్స్, 10 - సౌదీరియాల్స్, 800 - ఓమన్ బైసా, 1435 యు.ఎ.ఇ దిర్హామ్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల నిర్వహిణలో నిర్లక్ష్యం తగదు

### శిశు సంక్షేమ శాఖ పిడి విజయ




**మంత్రాలయం , న్యూస్** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ సూచించారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సమయ పాలన పాటించాలని సూచించారు. గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందివ్వాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సంతానం కలుగుతుందని పేర్కొన్నారు. ఇండికేటర్ల నిర్వహణలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాజేశ్వరి, సూపర్ వైజర్లు భాగ్య లక్ష్మి బాయి, సుమిత్ర, వీరగోవిందమ్మ, కాత్యాయని, అఖిల తో పాటు నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## 'రైతు సంబరాలు' ఎడ్ల బలప్రదర్శన పోటీల పోస్టర్ ను రిలీజ్ చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 6 (నంది పత్రిక)** నంద్యాల... ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 16వ తేదీన భారీ ఎత్తున 'రైతు సంబరాలు' నిర్వహించనున్నారు. మహానంది మండల టీడీపీ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అఖిల భారత స్థాయిలో 'ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన' పోటీలు 16-02-2026 (సోమవారం) ఉదయం 8:00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని వాటికి సంబంధించిన పోస్టర్ ను ఈరోజు నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నరాల మౌలిశ్వర్ రెడ్డి, కంచర్ల శివ, రాముడు, ఉల్లి మధు, పాశం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



## నేడు (ఫిబ్రవరి 7) రైస్ మిల్లుల యజమానులతో ఎం.ఎస్.ఎం.ఈ అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 నంది పత్రిక** జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల యజమానులతో వారి కార్యకలాపాల వైవిధ్యీకరణ మరియు విలువ జోడింపు అవకాశాలపై ఎమ్.ఎస్.ఎం.ఈ అవగాహన కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 9.00 గంటలకు పెద్దఅమీరం నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సమావేశంలో విలువ జోడింపు ద్వారా కొత్త అవకాశాలను అన్వేషించడానికి మరియు లాభదాయకతను పెంచుకోవడానికి అవకాశాలపై చర్చించడం జరుగుతుందని రైస్ మిల్ యజమానులు, పరిశ్రమ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, యువ నిపుణులు, అధికారులు, కీలక వాటాదారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు.

## మమత కిరాణం &జనరల్ స్టోర్ ను ప్రారంభోత్సవం చేసిన వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.

### యువత స్వయం ఉపాధిలో రాణించాలి.. బైరెడ్డి సిధార్థ రెడ్డీ.



**నందికొట్కూరు ఫిబ్రవరి 6( నంది పత్రిక)** కుటుంబ పై ఆధారపడకుండా యువత స్వయం ఉపాధిలో రాణించి కుటుంబ ఆర్థిక మెరుగుదలకు దోహదపడాలని వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యువతకు సూచించారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని వైయస్సార్సీపి ఎస్సి సేల్ నియోజకవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు యొక్క మమత కిరాణం జనరల్ స్టోర్ ప్రారంభోత్సవానికి వైసీపీ యువజన విభాగము రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మమత కిరాణం జనరల్ స్టోర్ నిర్వాహకుడు ప్రోప్రేటర్ రాజు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి స్థానిక నేతలు పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగిరెడ్డి, ఇప్పుడు మైనార్టీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ జబ్బార్ లతో కలసి రిబ్బన్ కట్ చేసి నూతన కిరాణం జనరల్ స్టోర్ ను ప్రారంభించారు. మమత కిరాణం జనరల్ స్టోర్ ప్రొప్రైటర్ మార్కెట్ రాజు తన కుటుంబ సభ్యులతో కలసి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వ్యాపారంలో దినదిన జరగాలని ఆకాంక్షిస్తూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయబ్, అల్లూరి క్రిష్ణ, రాహుఫ్ పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు ఉస్మాన్బేగ్, లక్ష్మాపురం టిడిపి నాయకులు ఉస్మాన్, స్కాలర్ స్కూల్ అధినేత కాలూరి శివప్రసాద్, శ్రీ నంది కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, వైసీపీ నాయకులు ఉపేంద్ర రెడ్డి, రైతు సంఘం నాయకులు బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు మాధురి గౌడ్, యువత పట్టణ అధ్యక్షులు లడ్డు, అబ్దుల్లా, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సంబంధించినపనుల బిల్లులు ఫిబ్రవరి 28 నాటికి అప్లోడింగ్ పూర్తి చేయాలి






## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6, నంది పత్రిక** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సంబంధించిన పనుల బిల్లులు చెల్లింపుల కొరకు ఫిబ్రవరి 28 నాటికి అప్లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మార్చి, 31వ తేదీ నాటికి ముగించి దాని స్థానంలో ఎదీ-+ =ాడీ+ పథకం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ – (గ్రామీణ్)లిఏప్రిల్ 1 వ తేదీ నుండి అమలులోకి రానున్నందున వీ+చీ=జు+ూ లో చేపట్టిన పనులను పూర్తి చేసి సంబంధిత బిల్లులను చెల్లింపులు కొరకు అప్లోడ్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మంజూరైన 345 పనులు వెంటనే ప్రారంభించి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. పోర్టల్ లో బిల్లులు అప్లోడ్ చేసేందుకు ప్రత్యేకంగా ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ను సహాయం తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన కోర్టు కేసులను వారం రోజుల్లో విచారణ పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద చేపట్టి వివిధ దశల్లో ఉన్న పనులు, ఇంకను ప్రారంభించవలసిన పనులను సత్వరమే పూర్తి చేసి సంబంధిత బిల్లులను చెల్లింపుల కొరకు అప్లోడ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వీ+చీ=జు+ూ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించిన నిధులను పూర్తిగా వినియోగించు కోవాలన్నారు. వీ+చీ=జు+ూ పథకం కింద మంజూరైన పనులు మార్చి 31 లోపుగా పూర్తి చేయకపోతే ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభం ప్రారంభించే కొత్త స్కీములో బిల్లులు చెల్లింపులు చేయడం కుదరదని కావున ఇంజనీరింగ్ అధికారులు దృష్టి కేంద్రీకరించి అన్ని పనులు మార్చి 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కేసిహెచ్ అప్పారావు పనుల ప్రగతి, బిల్లుల అప్లోడింగ్ పై మండల వారీగా ఈ అధికారులు ఎంపీడీవోలతో సమీక్షించారు.



# నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక



**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 నంది పత్రిక (శనివారం)** కడపకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత రానున్నారు. టీడీపీ కడప జిల్లా అధ్యక్షునిగా చడిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విజయవాడ నుంచి ట్రైన్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత శనివారం ఉదయం యర్రగుంట్ల రైల్వే స్టేషన్ కు ఉదయం ఆరు గంటలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. ఉదయం 10.30 గంటల వరకూ సందర్శకులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మంత్రి అందుబాటులో ఉండనున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో నిర్వహించే చడిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం తిరిగి ఆర్ అండ్ గెస్ట్ హౌస్ కు చేరుకుని, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండకు మంత్రి సవిత బయలుదేరి వెళతారని మంత్రి కార్యాలయం ఆ ప్రకటనలో వెల్లడించింది.

# ఫిబ్రవరి 8 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**-19 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలోలి**

**-రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ):**ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియం లో నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 7 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాలంటే ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి





## జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో; ఫిబ్రవరి6 నంది పత్రిక** ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియలో స్వయంగా పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలంటే ప్రజల పూర్తిస్థాయిలో ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియకు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం భీమవరం పట్టణం 21వ వార్డు పెద్ద పేట కుసుమ ప్రియ అపార్ట్మెంట్ వద్ద నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి నేరుగా ప్రజలతో మాట్లాడారు. కుటుంబ సభ్యులు వివరాలు, జీవన పరిస్థితులు, ప్రభుత్వ పథకాలు అమలు స్థితి వంటి వివరాలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా ఫోటోలు తీసి వారి వివరాలను యాప్ లో పొందుపరిచారు.ఏకీకృత కుటుంబ సర్వే పూర్తిగా సహకరించాలని కోరారు. సర్వే డేటా ఆధారంగా భవిష్యత్తు ప్రణాళికలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించబడతాయని అన్నారు.సర్వే నిర్వాహంలో భాగంగా ప్రజలు అందిస్తున్న సమాచారం ఏ విధంగా నమోదు అవుతుందని పరిశీలించారు. సర్వే సిబ్బంది పగడ్బండింగా పారదర్శంగా పనిచేయాలన్నారు. ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డు, పెన్షన్, ఆరోగ్య , విద్య, సంబంధిత వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా సర్వే చేయడానికి వచ్చిన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుక్కలు నివారణ కు చర్యలు తీసుకుంటున్నాం:

**మున్సిపల్ కమిషనర్ పి కిషోర్**






**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి6 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో వీధి కుక్కల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టడం జరిగింది. గత నెల నుండి ఇప్పటివరకు సుమారు 432 కుక్కలను పట్టడం జరిగింది మరియు ఈ కుక్కలన్నింటికీ ఏ బి సి చికిత్సలు నిర్వహించి చికిత్సతో పాటు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కూడా వేయించడం జరిగింది. పట్టణంలోని మిగిలిన అన్ని వీధులలో కూడా చివరి కుక్క వరకు పట్టి వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి అలాగే ఆంటీ రాబిస్ వ్యాక్సిన్లు వేయించి మళ్లీ అదే స్థానంలో వదలడం జరుగుతుందని కమిషనర్ కిషోర్ తెలియజేశారు. నిన్న తొమ్మంద్రు వీధిలో చిన్నపిల్లడి పై జరిగిన కుక్కల దాడి కి స్పందించి వెంటనే చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..

# ఏకీకృత కుటుంబ సర్వే, అప్పడా రిజిస్ట్రేషన్లపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి.



## క్షేత్రస్థాయిలో విధి నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఏకీకృత కుటుంబ సర్వే, అప్పడ రిజిస్ట్రేషన్స్, ఈ కేవైసీ అక్షరాంధ్ర, ఈ పి టి ఎస్ ప్రగతిపై మండలాల వారీగా మత్స్య శాఖ అధికారులు, డి ఆర్ డి ఏ, డ్వామా, ఎంపీడీవోలు, ఎఫ్ డి ఓ లుతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఏకీకృత కుటుంబ సర్వే, అప్పడా రిజిస్ట్రేషన్స్, ఈ కేవైసీ ఈ పి టి ఎస్ అప్లోడింగ్ తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రగతి రావడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రోజువారి సమీక్షలు నిర్వహిస్తున్న ప్రగతి సాధించక పోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాలలో సిబ్బంది తక్కువగా ఉండటాని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అవసరం మేరకు సిబ్బందిని కేటాయిస్తామని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు మంచి ప్రగతి చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిషరీస్, అగ్రికల్చర్, ఎనర్జీ, వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమంలో శ్రద్ధతో విధులు నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారు పర్యవేక్షిస్తే మంచి ప్రగతి సాధించవచ్చు అన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో కాళ్ళ, పాలకోడేరు, పోడూరు, తణుకు మండలాలు వెనుకబడి ఉన్నాయని, లక్ష్యసాధనకు కృషి చేయాలని ఎంపీడీవోలు ఆదేశించారు. అప్పడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో శ్రద్ధ చూపని పెద్ద రైతులకు నోటీసులు ఇచ్చి వారికి అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ప్రతిరోజు 100 ఈకేవైసీ లు పూర్తి చేయాలన్నారు. ఈ పి టి ఎస్ పోర్టల్ లో ఫైల్స్ అప్లోడింగ్ లో అత్తిలి, గణపవరం, పాలకొల్లు, పెనుమంట్ర, తాడేపల్లిగూడెం, ఉండి మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యాలు సాధించాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు సర్వేల ప్రగతిపై ప్రతిరోజు సమీక్షిస్తున్నందున జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్డిఏ పీడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డ్వామా పీడీ డాక్టర్ కె సి హెచ్ అప్పారావు, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్, సహాయ సంచాలకులు ఎల్ఎల్ ఎన్ రాజు, ఎంపీడీవోలు, ఎఫ్ డి ఓ లు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు..



# గంగ కాలువను పరిశీలించిన టీజీపీ చైర్మన్



**బండిఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 6:** బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న జి సి పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ కు పడిన గండిని తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవరెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. నీటిమట్టాన్ని తగ్గించి గండిపడిన ప్రాంతంలో సైడ్ వాళ్ళు మరింత కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి గండిని పూడ్చి వేయాలని తెలుగు గంగ ఈ ఈ శంకర్ రెడ్డిని ఆదేశించారు. ఎగువన దిగువన ఉన్న రైతన్నలు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా జెసిబి ప్రోక్లైనర్లు మిషన్లు సిద్ధం చేసి గండి ని పూడ్చివేయాలని ఆదేశించారు గండిని పూడ్చి వేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ్ కుమార్ రెడ్డి చెప్పారు

# వీధి కుక్కలను అరికట్టాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6** ఆళ్లగడ్డ పట్టణం లో వీధి కుక్కల బెడదను వెంటనే అరికట్టాలని అరికట్టాలని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ టౌన్ లో వీధి కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ కమిషనర్ కిషోర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. రోడ్డుపై, స్కూల్ కి వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు కుక్కలు ఖర్చు గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి వల్ల రాబిస్ వ్యాధి సోకి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వీధి కుక్కల వల్ల ఆళ్లగడ్డ టౌన్ ప్రజలు రోడ్ల మీద తిరగాలంటేనే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని బాధిత తల్లిదండ్రులు జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారనీ ఆయన తెలిపారు. కమిషనర్ మున్సిపల్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకొని వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలన్నారు. వీది కుక్కల సమస్యల గురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, మైలారు శ్రీరాములు, కొండపేట వీరయ్య, బావికాడ గుర్రప్ప, దూలం చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలి




**ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా పౌర సేవలుండాలి**

**త్రాగునీరు, డ్రైన్లు, శానిటేషన్ పక్కాగా ఉండాలి, ఏ ఒక్కటి లోటుకనబడినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటా**

**వేసవిలో ఎక్కడా త్రాగునీటి కొరత రాకుండా పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి**

**నూజివీడు మునిసిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**

ఏలూరు/నూజివీడు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6 నంది పత్రిక: నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025-2026 సంవత్సరముకు సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. శాఖలు వారీగా, వార్డులు వారీగా, పనులు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకు నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. మునిపాలిటీ సేవలు ప్రజలకు సంతృప్తి చెందేలా ఉండాలని, అంతేగాని మునిపల్ కార్యాలయంపై ఏఒక్క ఫిర్యాదు వచ్చినా క్షమించేది లేదని స్పష్టం చేశారు. త్రాగునీరు, డ్రైన్లు, శానిటేషన్ పక్కాగా ఉండాలని, ఏ ఒక్కటి లోటుకనబడినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని ఎక్కడా త్రాగునీటికీ ఎటువంటి సమస్య రాకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు. ఇందుకు నిధులు కొరత ఉండదని చెప్పారు. . మునిపల్ పరిధిలో పార్కులు అన్నింటిని అభివృద్ధి చేసి ప్రజలకు వాడుకులోకి తేవాలని అన్నారు. చిన్నారులకు, వృద్ధులకు, విశ్రాంత ఉద్యోగులకు ఉదయం పూట వాకింగు చేసుకుటకు, ఉల్లాసంగా కొంత సమయాన్ని గడపడం కోసం పార్కులు అభివృధి చాలా అవసరం అన్నారు. కుటుంబ, బంధు, స్నేహబంధాలు మరింత బలపడటానికి, పర్యావరణం పరిరక్షణకు, ఆరోగ్యవంతమైన జీవితానికి చాలా అవసరం అన్నారు. నూజివీడు మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, డ్రైన్లు అభివృద్ధి, పారిశుధ్యం, రహదారులు అభివృద్ధి, పేదలు గృహనిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేదవర్గాలు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సమర్థవంతంగా అమలు చెయ్యాలని తెలిపారు. మున్సిపల్ బడ్జెట్ లో అభివృద్ధి పనులు విషయంలో మేధావులు, సీనియర్ సీటిజన్స్, ప్రజలు ఆశయాలు, ఆలోచనలు, అభిప్రాయాలు అనుగుణంగా పనులు చేపట్టాలని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులు అందరికీ ప్రతి గడపకు వెళ్ళి అందించాలని, ఒక్క ఫిర్యాదు రాకూడదని అన్నారు. దివ్యాంగులు, లేవలేని పరిస్థితులలో ఉన్న వారి ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కమీషనరు కొరపాటి పీరయ్య, కౌన్సిలర్లు, ఇంజనీరింగు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి



**అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**

**అధికారులు, ఆలయ చైర్మన్ల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాల కల్పన**

వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6 : నంది పత్రిక శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు.. జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర బాలాజీ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంటాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం,గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయంల్లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె లోని భైరవేశ్వరస్వామి ఆలయం,పులివెందుల మండలం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం,వివిన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షి త్రిహితేశ్వర స్వామి దేవాలయం.. మొదలయిన 16 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రం లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు.సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా.. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు,108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.అనంతర జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు.అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు సంబందించి జిల్లా కలెక్టర్.. ఎస్పీ, సంబందిత అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు,సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ



మహానంది ఫిబ్రవరి 06 (నంది పత్రిక):– మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.శుక్రవారం సందర్భంగా ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాకారంలో మేళా తాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.



# అమీనాపురంలో బిఆర్ఎస్ ప్రచార జోరు.



కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో అమీనాపురం పరిధిలోని 5వ, 6వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతుంది. వార్డుల పరిధిలోని యువత ఉత్సాహంగా ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ గెలుపు 5, 6 వార్డుల అభివృద్ధికి మలుపంటూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



# పట్టాదారు పాసుబుక్‌ల పంపిణీ రైతులకు రాజముద్రతో హక్కుల పత్రాలు అందజేత



పోరుమామిళ్ల ఫిబ్రవరి 6 (నంది పత్రిక ): బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం దమ్మన్నపల్లి పంచాయతీలో ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “మీ భూమి మీ హక్కు” కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బద్వేల్ టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం తహసీల్దార్ , కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ ఏఎంసీ చైర్మన్ సుప్రజ, టీడీపీ ఉపాధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొని రైతులకు పాసుబుక్‌లు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భూ హక్కుల విషయంలో రైతులకు శాశ్వత భద్రత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్‌లు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# అనారోగ్యంతో మహానంది దేవస్థానం ఉద్యోగి మృతి



మహానంది, ఫిబ్రవరి 06 (నంది పత్రిక):– మహానంది దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎర్రమల మదన్ కుమార్ (36)శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను గత రెండు రోజుల క్రితం నంద్యాల లోని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఈఓ శ్రీనివాసరెడ్డి,వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఆలయ ఉద్యోగులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయల చెక్కు ను అందజేశారు.వారి వెంట పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి,నీలకంటేశ్వర రాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమరాపురంలో చింతఫల సాయం వేలం పాట

అమరాపురం నంది పత్రిక న్యూస్ ఫిబ్రవరి 06: మండల మండల కేంద్రంలోని అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధి నందు గల ఉన్న చింతపల సాయం బహిరంగ వేలం పాట డివిజనల్ పంచాయతీ అధికారి పెనుగొండ వారు వేలం పాట వేసుకునుటకు తగిన ఉత్తర్వులు ఇచ్చినందున గ్రామపంచాయతీ ఏరియాలోని చింతపల సాయమును వేలం పాట ద్వారా నేడు 7వ తేదీన శనివారం ఉదయం 10:30 నుండి వేలంపాట నిర్వహిస్తామని ఈ ఓ ఆర్ డి ప్రసాద్ మరియు పంచాయతీ కార్యదర్శి యోగానంద్ ప్రకటించారు. అలానే వేలంపాటలో పాల్గొనే వారు రూపాయలు 10,000/- డిపాజిట్ చెల్లించి తగిన నిబంధనలో షరతుల కొరకు పంచాయతీ కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన కోరారు.



# సుస్థిర సహజ వనరుల నిర్వహణకు నాబార్డు వాటర్‌షెడ్ ప్రాజెక్టులు కీలకం





## వాటర్‌షెడ్ అభివృద్ధి ద్వారా గ్రామీణ జీవనోపాధుల బలోపేతం

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

ప్యాపిలి / నంద్యాల, ఫిబ్రవరి 06(నంది పత్రిక):- సుస్థిర సహజ వనరుల నిర్వహణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర జీవనోపాధుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నాబార్డు ఆర్థిక సహకారంతో, ఎస్ఆర్ఈడీ సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ప్యాపిలి మండలం ఎస్. రంగాపురం గ్రామంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు సూర్యప్రకాశ్ రెడ్డి గారితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. డీడీఎం నాబార్డు కే.ఆర్.డి. కార్తీక్, ఎస్ఆర్ఈడీ ఎన్‌జీవో అధ్యక్షులు దామోదర్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, డ్వామా పీడీ సూర్యనారాయణ, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు డీడీఎం నాబార్డు కలిసి ప్రాజెక్టు పరిధిలోని సీబీపీ రిడ్జ్ ప్రాంతంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ పనులను జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ పనుల ద్వారా మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు, భూసార అభివృద్ధికి సంబంధించిన క్షేత్రస్థాయి చర్యలకు శ్రీకారం చుట్టినట్లయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే కలచట్ల వాటర్‌షెడ్ పరిధిలో సామాజిక మరియు జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటినట్లు చెప్పారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) లబ్ధిదారులకు జీవనోపాధి సహాయ చెక్కులు పంపిణీ చేసి, గ్రామీణ కుటుంబాల ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జీవనోపాధి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, ఉద్యానవన శాఖతో సమన్వయంతో కలచట్ల వాటర్‌షెడ్ లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఇవి విలువ ఆధారిత వ్యాపారాన్ని ప్రోత్సహించడంతో పాటు, శుభ్రమైన శక్తి వినియోగం ద్వారా చిన్న వ్యాపారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించి, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. దీని వల్ల సాగునీటి సమర్థ వినియోగంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడనున్నాయని అన్నారు. అదేవిధంగా సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో-రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా సహజ వ్యవసాయానికి అవసరమైన కషాయాల తయారీ జరగడంతో పాటు, రైతుల్లో సహజ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రచారానికి ఇది కీలక కేంద్రంగా నిలవనుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ విధానం, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానాల ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం వాటర్‌షెడ్ అభివృద్ధి, జీవనోపాధుల మెరుగుదల, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అన్ని శాఖల సమన్వయంతో అమలవుతుందని కలెక్టర్ అన్నారు.

# శ్రీశైలం నిర్వాసిత ముంపు బాధితులను స్థానిక నేతలు ఓట్ల కోసం వాడుకొని వదిలేశారు.

## శ్రీశైలం నీటి ముంపు నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు. నారాయణరెడ్డి.

నందికొట్కూరు ఫిబ్రవరి 6( నంది పత్రిక) శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో శ్రీశైలం పరివాహక గ్రామాల ప్రజలు తమ ఆస్తులను త్యాగం చేసి రాష్ట్రంలో ప్రజలకు వెలుగులు నింపి ముంపు బాధితులు మాత్రం ఇంకా చీకట్లోనే తమ కుటుంబాలను సాగదీస్తున్నారని, ఇంకా 670 మంది కి 98 జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, గత వైసిపి ప్రభుత్వం విస్మరించడంతో ఓట్లతో తగిన బుద్ధి చెప్పామని, ఎన్నికలలో కూటమినేతలు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ శ్రీశైలం నీటిముంపు బాధితులను ఆదుకొని ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ నేటికి నెరవేరడం లేదని అందులో స్థానిక ఎమ్మెల్యే,ఎంపీల నిర్లక్ష్యమే కారణమని ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని శ్రీశైలం నీటిమునక నిర్వాసితుల సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో శ్రీశైలం నీటి ముంపు నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంగం అధ్యక్షుడు నారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. 2014, 19,24 పాలక ప్రభుత్వాలు ఆరకొరక ఉద్యోగాలు ఇచ్చి , ఎన్నికలు వస్తే మరల వాగ్దానాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. గత ఎన్నికలలో కూటమినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు నందికొట్కూరు



ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు శ్రీశైలం నీటి ముంపు బాధితులను తమ అధికారం లేకొస్తే ఉద్యోగాలు ఇచ్చి ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల సమక్షంలోనే హామీలు ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని స్థానిక నేతలు గుర్తించుకోవాలన్నారు. గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే గీత్త జయసూర్య అసెంబ్లీలో ప్రస్తావించిన నేటికీ చలనం లేదన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా తమ ప్రయత్నాలు ఎమ్మెల్యే ఎంపీలు కొనసాగించకపోవడం చాలా విచారకరమన్నారు. వారి నిర్లక్ష్యంలో సర్వం కోల్పోయిన నిర్వాసిత బాధితులను ఆదుకోవడంలో చిత్తశుద్ధి లేదని విషయం స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ఇకనైనా శ్రీశైలం నీటి ముంపు బాధితులకు న్యాయం చేసే ఆదుకోవాలని తపన ఉంటే కచ్చితంగా ఆదుకొనేలా 670 మందికి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ స్వార్థాలకు ఉపయోగించుకుని వదిలేస్తే మరోసారి ఓటుతోనే శ్రీశైలం నీటి ముంపు కుటుంబాల ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నీటిముంపు సంఘం సభ్యులు కే మురళి, బి నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలోని వివిధ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ

## తిక్క స్వామి దర్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన....

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



నంద్యాల క్రైం, 06ఫ్రిబ్రవరి(నంది పత్రిక):- నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నంద్యాల పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , ఫింగర్ ప్రింట్ కార్యాలయం మరియు తిక్క స్వామి దర్గా వద్దగల బందోబస్తు ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిక్కస్వామి దర్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి దర్గాను సందర్శించే భక్తులకు మరియు పట్టణ ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం సిబ్బందిని అప్రమత్తం చేస్తూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఫింగర్ ప్రింట్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయ పరిసర ప్రాంతాలను మరియు స్టేట్ క్రిమినల్ డేటా బేస్ మరియు సెంట్రల్ క్రిమినల్ డేటా బేస్ లను పరిశీలించి పలు సూచనలు తెలియజేయడం జరిగింది. అనంతరం కార్యాలయ పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్టేషన్ వద్ద గల ఫిర్యాదుదారులతో మాట్లాడి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నాడు అనంతరం స్టేషన్ నందు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.



# విజయవాడలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



మడకశిర నంది పత్రిక న్యూస్ ఫిబ్రవరి 06: మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ బూత్/పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లలో నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ఆదేశాల మేరకు జరిగే పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా వారి వాక్చాతుర్యాలతో అందించిన మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ శిక్షణా తరగతులకు హాజరు కావడంతో పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ. శిక్షణ తరగతుల్లో అందించిన సమాచారం ఈ విధంగా పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్‌మెంట్, బూత్ కమిటీల బలోపేతం, ఓటరు జాబితా పరిశీలన మరియు భవిష్యత్ కార్యక్రమాలపై 1050 మందికి పైగా సభ్యులకు ఈ వర్క్‌షాప్‌లలో అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ ముఖ్య అంశాలు నిర్వహణ గురించి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్, మరియు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని దిశానిర్దేశం చేశారు. పాల్గొన్నవారిలో పార్లమెంట్ కమిటీల నుండి 1050 మందికి పైగా సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బూత్ బలోపేతం చేయడానికి ప్రతి బూత్‌లో కమిటీలను బలోపేతం చేయడం మరియు ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించడం. పార్టీ సిద్ధాంతాలు గురించి తెలియజేస్తూ నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, సిద్ధాంతాలు మరియు కార్యకర్తల ప్రాధాన్యతను వివరించారు. ట్రైనింగ్ బూత్ కన్వీనర్లు మరియు క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లకు ఎన్నికలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చారు. సామాజిక న్యాయం వంటి కమిటీల్లో సామాజిక న్యాయం ఉండేలా చూడాలని సూచించారు. అలానే ప్రధాన సూచనలు సామాన్య కార్యకర్తకు ప్రాధాన్యత, పార్టీ కార్యక్రమాలను (ఉదా: భవిష్యత్ గ్యారెంటీ) బూత్ స్థాయికి తీసుకెళ్లడం, మరియు బూత్ మేనేజ్‌మెంట్‌లో చురుకుగా పాల్గొనడం వంటి శిక్షణ కార్యక్రమాలను తెలియజేశారని రాష్ట్ర వక్తలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం నుండి ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, అగళి జడ్పీటీసీ ఉమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రైతులే స్వయంగా ఈ-పంట నమోదు చేసుకునే అవకాశం : ఏఓ స్వాతి



వెలుగోడు, ఫిబ్రవరి 06 (నంది పత్రిక): రైతులు ఇకపై తమ పంటలను స్వయంగా రైతు యాప్ ద్వారా ఈ-పంట నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ, రైతులు యాప్‌లోని "నా పొలాలు" ఎంపిక ద్వారా తమ పొలాల వివరాలను పరిశీలించి త్వరితగతిన పంట నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోగలరు అని తెలియజేశారు.రైతు యాప్‌లో పంట నమోదు విధానం లాగిన్ అయిన తర్వాత రైతుల హోమ్ పేజీలోని "మై ఫార్మర్స్" పై క్లిక్ చేస్తే తమ ఖాతాతో లింక్ అయిన అన్ని పొలాల ప్లాట్ల జాబితా కనిపిస్తుంది. రైతు ఒక పొలాన్ని ఎంపిక చేస్తే సంబంధిత పంట వివరాల పేజీ తెరుచుకుంటుంది.క్రాప్ డీటెయిల్స్ పేజ్‌లో వచ్చే పరిస్థితులు,పరిస్థితి 1: మొత్తం పొలానికి పంట నమోదు అయి ఉంటేపొలం మొత్తం విస్తీర్ణానికి పంట నమోదు పూర్తయి ఉంటే యాప్‌లో అభ్యర్థన/గ్రీవెన్స్ మాత్రమే కనిపిస్తాయని తెలిపారు. పంట వివరాల్లో తప్పులు ఉంటే ఫిర్యాదు నమోదు చేసుకోవాలన్నారు.పరిస్థితి 2: కొంత భాగానికి మాత్రమే పంట నమోదు అయి ఉంటే పొలం విస్తీర్ణంలో కొంత భాగం మాత్రమే నమోదు జరిగితే రెండు బటన్లు కనిపిస్తాయని చెప్పారు.అభ్యర్థన/గ్రీవెన్స్ (ఇప్పటికే నమోదైన పంటలపై సమస్య ఉంటే)మీ పంటను బుక్ చేసుకోండి (మిగిలిన భూమికి పంట నమోదు చేయడానికి) పరిస్థితి 3: రైతు మొత్తం భూమికి పంట నమోదు చేసినప్పుడు రైతు మొత్తం విస్తీర్ణానికి పంట నమోదు చేస్తే యాప్‌లో"ఈ సీజన్‌కు మీ పంట నమోదు విజయవంతంగా పూర్తయింది"అనే సందేశం కనిపిస్తుంది.రైతు విశిష్ట నమోదు సంఖ్య తప్పనిసరి ఏఓ స్వాతి మాట్లాడుతూ, రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవకులను కలసి తప్పనిసరిగా ఫార్మర్ కంప్షన్ (విశిష్ట నమోదు సంఖ్య) పొందాలని సూచించారు. ఈ నంబరు ఉంటేనే పీఎం కిసాన్ అమౌంట్ తో పాటు ఇతర వ్యవసాయ ప్రయోజనాలు రైతులకు అందుతాయని తెలిపారు

# ఎంపీపి బుగ్గన జన్మదిన వేడుకలు



బేతంచెర్ల తెఫిబ్రవరి 6( నంది పత్రిక). బేతంచర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బేతంచర్ల పట్టణ మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు,వైసిపి పార్టీ యువ కార్యకర్తలు,సానుభూతి పరులు శుక్రవారం సాయంకాలం ఎంపీపీ జన్మదిన వేడుకలు సంతోషం సంబరాలతో జరిపారు. బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి అందరూ కలిసి ఎంపీపీతో కేక్ కట్ చేయించడం జరిగింది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించినందుకు అన్న మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఎంపీపీగా ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగించినందుకు, బేతంచెర్ల మండల ప్రజా లందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక శోభతో అలరించిన కేజీబివి సరస్వతి పూజ....

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి...

## ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మిదేవి:





మద్రిపాడు ఫిబ్రవరి 06నంది పత్రిక : మండల కేంద్రం లోని మద్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మిదేవి ఆధ్వర్యం లో టీచర్లు, విద్యార్థినిలు కలిసి ఘనంగా అధ్యాత్మిక శోభతో సరస్వతి పూజ నిర్వహించారు . వివిధ పరిమళ పుష్పాలతో సరస్వతి దేవి విగ్రహాన్ని అందంగా అలంకరించారు .పదవ తరగతి విద్యార్థినిలు ఉపాధ్యాయునీలు అందరూ విచ్చేసి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితునితో పూజా కార్యక్రమం నిర్వహించి విద్యార్థినులకు ఆశీర్వచనలు అందించారు సరస్వతి దేవి పూజా కార్యక్రమం అనంతరం సాంస్కృతిక నృత్యాలతోవిద్యార్థనీలు అలరించారు.పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలురావాలని కోరుకు న్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మిదేవి మాట్లాడుతూ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా రాయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని కోరారు. పట్టుదల ఉంటే సరస్వతీ కటాక్షం లభించి చదువు, జ్ఞానం ప్రాప్తిస్తాయన్న విశ్వాసం వేల సంవత్స రాల నుంచి భారతీయ సమాజంలో వ్యాపించి వుందని ఈ పూజ చేయడం వలన విద్యార్థనిల అందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉంటుందని అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీలు , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

# రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు అందిస్తుంది..







**వసతి గృహాల్లో విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలి...**

**ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది**

**ప్రభుత్వమే స్వయంగా మెనూను రూపొందించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని అందిస్తుంది**

**విద్యార్థులకు స్వయంగా రాత్రి**

### భోజనాన్ని వడ్డించిన కలెక్టర్.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం (ఆకివీడు) చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 6 నంది పత్రిక ఆకివీడు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా వసతి గృహాలకు హాజరు అవ్వాలని, మీ అన్నదమ్ములు కూడా వసతి గృహానికి వచ్చేలా చూడాలన్నారు. మీకు మంచి చదువు, ఆహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని తెలిపారు. వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. దోమలు రాకుండా కిటికీలకు మెష్ లు వేయించాలని ఆదేశించారు. హాజరు శాతం తక్కువగా ఉండటంపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంత మంచి వసతి గృహంలో కేవలం 26 మంది విద్యార్థులు మాత్రమే ఉండటంతో అక్కడికి వచ్చిన స్టూడెంట్స్ రక్షణ దళం బృందానికి వసతి గృహంలో చేరికలు పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, మీ ద్వారా మా దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదులు మాత్రమే కాదని, వసతి గృహాల సంక్షేమం, విద్యార్థులు చేరికలకు కూడా బాధ్యతగా తీసుకోవాలని రక్షణ దళం బృందానికి వివరించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాన్ని కొసరి కొసరి వడ్డించారు. మంచి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా చదువుపై దృష్టి పెట్టగలుగుతారని, అన్ని పదార్థాలను వదలకుండా తినాలని ఒక అమ్మలా చెప్పారు. ఈ సందర్భంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి. అరుణ కుమారి, వసతి గృహ సంక్షేమ అధికారి జి.ఎన్.వి ఫణి కుమార్, ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్, తహసిల్దార్ ఫరూక్, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి 20,45,000/-రూపాయల చెక్కు

### చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



నంద్యాల క్రైం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):- నంద్యాల జిల్లా నందికొట్కూరు సర్కిల్ ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం . నాగేష్ ఉద్యోగ నిర్వహణలో ఉంటూ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరిగింది. సదరు పోలీస్ కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నదానికి నిదర్శనంగా పోలీస్ చీఫ్ ఆఫీసు నుండి రావలసిన బెనిఫిట్స్ ను ఉన్నతాధికారులతో మాట్లాడి మృతుడు రెండవ కుమారునికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 20,45,000/-రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, నాగేష్ కుటుంబానికి రావలసిన మరిన్ని బెనిఫిట్స్ ను త్వరగా అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)"నిర్వహించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి06(నంది పత్రిక):- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ గారికి తెలియచేసినారు. పోలీస్ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియజేశారు.

## ధాన్యం మద్దతు ధర, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణాలు పొందాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 6 నంది పత్రిక ఆకివీడు మండలం మాదివాడ గ్రామంలో రైతు గంధం రమేష్ బాబు స్వయంగా నమోదు చేసుకుంటున్న ఈ-క్రాప్ బుకింగ్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం రాత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంలో రైతుతో మాట్లాడుతూ ఏ వెరైటీ వేశారు, విస్తీర్ణం ఎంత, పంట రుణం ఏమైనా తీసుకున్నారా, ఎప్పటికీ కోతలకు వస్తుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ పంట నమోదు రైతుతో కలిసి వారి పొలం దగ్గరకు వచ్చి ఈ క్రాప్ బుకింగ్ చేసేవారని, ఇప్పుడు ఈ విధానాన్ని ప్రభుత్వం సరళతరం చేస్తూ రైతే స్వయంగా ఈ పంట నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. దీనికోసం ప్రభుత్వం ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం) ను రూపొందించి అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు. దీనిలో భాగంగా రైతు స్వయంగా నమోదు చేసుకుంటున్న ఈ పంట ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవడం వల్ల రైతులకు అనేక ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణాలు సులభంగా అందుతాయని తెలిపారు. పంటల డేటాను డిజిటల్గా రికార్డ్ చేసి, పరిహారాలు, బీమా వంటివి వేగంగా అందించడానికి సహాయపడుతుందన్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాలు, సున్నా వడ్డీ పథకాలు సులభంగా పొందవచ్చు అన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వంటి పంట బీమాలో ఈ క్రాప్ బుకింగ్ చేసుకుంటే చేరవచ్చు అని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, యంత్రాలపై సబ్సిడీలు, రాయితీలు లభిస్తాయి అన్నారు. వర్షాలు, తుఫానులు, కరువు వంటి సందర్భాల్లో పంట నష్టానికి త్వరగా పరిహారం వస్తుంది, ఈ పంట డేటా ఆధారంగా లెక్కింపు సులభం అవుతుందన్నారు. పి యం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాల లబ్ధి పొందడానికి ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్మకం చేయడానికి వీలవుతుంది అన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదును తప్పకుండా పూర్తి చేసుకోవాలి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో వ్యవసాయ శాఖ ఏ.డి ప్రతప్ జీవన్, ఎం ఏ ఓ సిహెచ్ ప్రియదర్శని, తహసిల్దార్ ఫరూక్, వీఏఏలు శ్రీనివాస్, కిషోర్, ఏఈఓ సంతోష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ - బొల్లా వెంకటరావు, కూటమి నాయకులు గంధం ఉమా, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూడండి, కాంగ్రెస్ ను ఆదరించండి.

### కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ను ఆదరించాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం కాంగ్రెస్ బలపరిచిన 7వ వార్డు అభ్యర్థి రడం శ్రీనివాస్, 12వ వార్డు అభ్యర్థి తరాల వీరేష్ ల గెలుపు కోరుతూ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మరింత అభివృద్ధికి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగత్తంతా జగదీశ్వర స్వరూపమే - ఇదే మనఋషులు మనకందించిన వారసత్వం.





కొత్తపల్లి. ఫిబ్రవరి 06 . (నంది పత్రిక ): జగత్తంతయూ జగదీశ్వర స్వరూపమేనని, ప్రతి జీవిపట్ల కరుణాపూరితమైన భావనతో మెదిలినపుడే పరిపూర్ణమైన మానవుడు అవుతాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రవచించారు. మూడు రోజులు స్వాత్మానంద సరస్వతి స్వామీజీ చేసిన శ్రీమద్రామాయణ, మహాభారత, భాగవత ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు సోముల కృష్ణారెడ్డి, గీతా ప్రచారకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు, స్థానిక అర్చకులు గోసుకొండ రాఘవేంద్ర శర్మ, భక్తమండలి సభ్యులు ఎస్. నారాయణ రెడ్డి, శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, రామిరెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్ రెడ్డి, మల్లారెడ్డి, సోముల లక్ష్మీశ్వరమ్మ, లక్ష్మీదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే కేసముద్రం అభివృద్ధి

### ఎంపి పోరిక బలరాం నాయక్



కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):కేసముద్రం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీలో 13వార్డు కాంగ్రెస్ అభ్యర్థి డా.అల్లం రమ నాగేశ్వర రావు గెలుపు కోరుతూ గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. కేసముద్రం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే అధికార కాంగ్రెస్ కి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డులో అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకులుగా ఉన్నారని, కేసముద్రం మున్సిపాలిటీలో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఎంపీగా తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎంపి బలరాం నాయక్ హామీ ఇచ్చారు.

### పటాన్‌చెరులో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచార జోరు.

### బిఆర్ఎస్ గెలుపు 11వ వార్డు అభివృద్ధికి మలుపు.

### బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సతీష్ రెడ్డి.

కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ బలపరిచిన ఆగే రాము ప్రచారంలో జోరును ప్రదర్శిస్తున్నారు. ఆగే రాము గెలుపు 11వ వార్డు అభివృద్ధికి మలుపు అవుతుందని బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం 11వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ఆగే రాము, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నాశన కార్యక్రమాలను, బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.





## రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం

### శంకుస్థాపన చేసిన మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. జి.కొండూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదలకు వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం రూ.429.60 కోట్లు చెల్లించినట్లు వివరించారు. అలాగే అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12.94 కోట్ల రూపాయలు అందించామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆపన్నులకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మతాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు.

ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్‌ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు.

ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి.

అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

## ప్రభుత్వ పథకాల లబ్ధి జరిగేలా చేయడమే బిజెపి లక్ష్యం:

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు.



**కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ 12వ వార్డులో బిజెపి అభ్యర్థి బోగోజు నాగేశ్వరాచారి తరపున జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలకు ఇళ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా పనిచేయడమే బిజెపి లక్ష్యమని వివరించారు. గతంలో దశాబ్దాల పాలనలో ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరగలేదని విమర్శించారు. 12వ వార్డులో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల అభివృద్ధికి నాగేశ్వరాచారి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తారని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అమలవుతాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బోగోజు నాగేశ్వరాచారి అందుబాటులో ఉండే నాయకుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులను పట్టణానికి తీసుకువచ్చి అభివృద్ధిని వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి నాగేశ్వరాచారిని గెలిపించాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల మద్దతు కోరారు.



## మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

### ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

## గడ్చిరోలిలో మరోమారు కాల్పులు ముగ్గురు మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఊాఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్‌తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

### శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .

## ప్రజా ప్రభుత్వంతోనే మున్సిపల్ అభివృద్ధి

### అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి



**కేసముద్రం, ఫిబ్రవరి 06(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం లో 5వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ బలపరిచిన అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అయిదవ వార్డులోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, హనుమంతరావు నగర్ కాలనీలో నీటి సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇవ్వడంతో పాటు సన్నబియ్యం కూడా ప్రభుత్వం ఇస్తుందని, డ్వాక్రా గ్రూపు మహిళలకు పావులా వడ్డీని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం మహిళల పక్షపాతిగా మహిళల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పని చేస్తుంది. కాబట్టి మహిళా ఓటర్లు అందరూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎల్లగౌడ్, మాజీ ఎంపీటీసీ రవి నాయక్, మిట్టగడుపుల యాకూబ్, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, యార సాగర్, షేకిడి సతీష్, వేల్పుగొండ ఏలియా, జన్ను శ్రీను, నద్దునూరి సారంగం, బంటు శ్రావణ్, జన్ను సుశీల, భోగం రమాదేవి, నద్దునూరి లక్ష్మి, గడిపల్లి యాకన్న, బంధు సోములు పాల్గొన్నారు.



## రెపోరేట్‌లో కానరాని మార్పులు

### యథాతథంగా ద్రవ్యపరపతి విధానం

### ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

## పులి జాడ కోసం వెదుకులాట

మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వణ్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో గురువారం నాడు కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు. పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకునేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం. కాగా, పులి సంచారం నేపథ్యంలో జిల్లా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి ఎక్కడి నుంచి ఎటు వైపు వెళ్తుందో అర్థంకాక బావుల వద్ద ఉన్న డెయిరీ ఫామ్‌లు, పాడిగేదెలతో పాటుగా ఇతర ప శువులను కాపాడుకునేందుకు రైతులు కంటిమీద కును కు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు.

## దర్శకుడు శంకర్ మాతృ మూర్తి దశదిన వేడుకలు

### ఒకే వేదికపై డా.మందక్రిష్ణ,విశారధన్ మహారాజ్

**కల్వకుర్తి ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్** ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్ మాతృ మూర్తి సక్కుబాయి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని వారి నివాసంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ పురస్కార అవార్డు గ్రహీత మందక్రిష్ణ మాదిగ, ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్ విశారధన్ కలిసి సక్కుబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒక అరుదైన కలయిక చోటుచేసుకుంది. విశారధన్, మందక్రిష్ణ మాదిగ.. దారులు వేరైనా లక్ష్యం ఒకటే.. అలాంటి ఇద్దరు నాయకులు ఒకే చోట కలవడంతో దళిత బహుజన , బడుగు బలహీనవర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారు ఇలాగే కొనసాగి సమాజాన్ని ఉత్తేజ పరచాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు, కల్వకుర్తి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com